
NE click
ePaper
www.shanmukhavelugu.com

RNI : APTEL / 2023 / 89152

షణ్ముఖ
SHANMUKHAVELUGU
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
PL.NO.IR/RNP/SV/26/2026

సంపుటి : 03 సంచిక : 265
శనివారం 10 అక్టోబర్ 2026 పేజీలు 8 వెల : రూ.3
Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.



రైతులు పంట గురించి
ఆలోచించాలే తప్ప ఆందోళన చెందకూడదు

నర్సింగోలులో చంద్రబాబు ప్రసంగం డీటెయిల్స్
ప్రకాశం జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన సీఎం చంద్రబాబు
'మీ భూమి-మీ హక్కు' కింద రాజముద్రతో కొత్త పాస్‌బుక్‌ల పంపిణీ
రూ.166 కోట్లతో పోతుల చెంచయ్య పాలేరు రిజర్వాయర్‌కు శంకుస్థాపన
అధికారుల పనితీరుపై బహిరంగంగా సమీక్ష.. పనితీరు మెరుగుపరుచుకోవాలని ఆదేశం
బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వ నిబద్ధతను పునరుద్ఘాటించిన ముఖ్యమంత్రి



(షణ్ముఖ వెలుగు, కొండపి, అక్టోబర్ 9)

రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లలా పాలన సాగిస్తామని, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లా జరుగుమల్లి మండలం నర్సింగోలులో శుక్రవారం ఆయన పర్యటించి, 'మీ భూమి – మీ హక్కు' కార్యక్రమంలో భాగంగా రైతులకు కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ, దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. రైతు పొలంలో పంట గురించి ఆలోచించాలి గానీ, తన భూమి భద్రతపై ఆందోళన చెందకూడదన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు.

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

గత ప్రభుత్వ హయాంలో భూ రికార్డుల విషయంలో జరిగిన అవకతవకలను సరిదిద్ది, రైతులకు పూర్తి భద్రత కల్పిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. "మీ భూమి మీదే, హక్కు మీదే, ఆ హక్కును కాపాడే బాధ్యత మాది. అందుకే పాత పాస్‌బుక్‌లపై నాయకుల బొమ్మలు తొలగించి, ప్రభుత్వ రాజముద్రతో గ్యారెంటీ ఇస్తున్నాం" అని అన్నారు. వివాదాస్పద ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేశామని, రైతులను తీవ్రంగా ఇబ్బంది పెట్టిన 22ఏ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించామని వివరించారు.

బీసీ రిజర్వేషన్లపై వెనక్కి తగ్గేది లేదు

స్థానిక ఎన్నికల్లో 34 శాతం
బీసీ రిజర్వేషన్లకు సుప్రీంకోర్టు బ్రేక్
ఈ అంశంపై ఏపీ ప్రభుత్వ పిటిషన్‌ను కొట్టివేసిన
సర్వోన్నత న్యాయస్థానం
34 శాతం కోటాకు కట్టుబడి ఉన్నామని
స్పష్టం చేసిన మంత్రి పార్థసారథి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,అక్టోబర్ 09)

త్వరలో బీసీ గణన పూర్తి చేసి రిజర్వేషన్లు కల్పిస్తామన్న ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రయత్నాలకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది.రిజర్వేషన్ల పరిమితి 50 శాతానికి మించరాదన్న నిబంధనను అధిగమించేందుకు అవసరమైన శాస్త్రీయ సమాచారాన్ని ప్రభుత్వం సమర్పించలేదని పేర్కొంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది. దీంతో ప్రస్తుతానికి స్థానిక ఎన్నికల్లో 34 శాతం బీసీ కోటాను అమలు చేసేందుకు చట్టపరమైన ఆటంకాలు ఏర్పడ్డాయి.

ఈ తీర్పు నేపథ్యంలో మంత్రి కొలుసు పార్థసారథి స్పందిస్తూ, తమ ప్రభుత్వం బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. "బీసీ రిజర్వేషన్ల విషయంలో న్యాయపరంగా ముందుకెళ్లాలని సుప్రీంకోర్టు చెప్పింది. రిజర్వేషన్లు ఇవ్వొద్దని చెప్పలేదు. త్వరలోనే బీసీ గణన పూర్తి చేసి, దానికి ఆమోదం పొంది రిజర్వేషన్లు కల్పిస్తాం. స్థానిక ఎన్నికలు నిర్వహించకపోతే కేంద్ర ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోతాయి" అని ఆయన వివరించారు. ▶2లో

డేటా సెంటర్లను అడ్డుకునేందుకు వైకాపా కుట్రలు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,అక్టోబర్ 09)

రాష్ట్రంలో డేటా సెంటర్లను అడ్డుకునేందుకు వైకాపా అధినేత జగన్, ఆ పార్టీ నాయకులు కుట్రలు పన్నుతున్నారని ఏపీ బయో డైవర్సిటీ బోర్డు ఛైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్ ధ్వజమెత్తారు. విశాఖలో ఏఐ హైపర్‌స్కేల్ డేటా సెంటర్‌కు వ్యతిరేకంగా పర్యావరణవాదుల ముసుగులో న్యాయస్థానాల్లో పిటిషన్లు వేశారని దుయ్యబట్టారు. పేటీఎం యూట్యూబర్లు, మేధావులతో డేటా సెంటర్లపై తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర ▶2లో

నిఘా నీడలో దిల్లీ.. అపాయింట్‌మెంట్లు రద్దు చేసుకున్న అమిత్ షా



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,అక్టోబర్ 09)

సీఈసీకి వ్యతిరేకంగా కాక్రోచ్ జనతా పార్టీ , ప్రతిపక్ష ఇండియా కూటమి దిల్లీలో భారీ ఆందోళనలకు పిలుపునిచ్చాయి. ఈ నేపథ్యంలో దేశ రాజధానిలో కఠిన భద్రతా చర్యలను అమలు చేస్తున్నారు. కేంద్రం 20వేలకు పైగా పోలీసులు, పారామిలిటరీ బలగాలను మోహరించింది. మరోవైపు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్ని అపాయింట్‌మెంట్లు, అధికారిక పర్యటనలు రద్దు చేసుకున్నారు. దిల్లీ సహా పొరుగు రాష్ట్రాల్లోని పరిస్థితులపై రెండ్రోజులుగా ఆయన అత్యున్నతస్థాయి సమీక్షలు నిర్వహిస్తున్నారు. ముఖ్యమైన ప్రదేశాల్లో భద్రతా చర్యలను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. పెద్ద ఎత్తున ఆందోళనకారులు జంతర్‌మంతర్ వద్దకు చేరుకునే అవకాశం ఉండడంతో దిల్లీ సరిహద్దుల్లో వాహనాల తనిఖీలను పెంచారు. జంతర్‌మంతర్ వద్ద సీజేపీ నిరసనకు పోలీసులు అనుమతి నిరాకరించారు. నిరసనకారులను నిరంతరం పర్యవేక్షించడానికి సీసీటీవీ నిఘా , ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ కెమెరాలు ఏర్పాటు చేశారు. రైల్వే, బస్ స్టేషన్ల వద్ద భద్రత పెంచారు. నిరసనకారులుగా నటిస్తూ.. నేరస్థులు ఆందోళనల్లో పాల్గొనకుండా అడ్డుకునేందుకు భద్రతా సంస్థలు చర్యలు చేపట్టాయి. సోషల్ మీడియా పోస్టులపైనా ప్రత్యేక నిఘా పెట్టాయి. నేటి నుంచి మూడు రోజుల పాటు భారీ నిరసనలు చోటుచేసుకునే అవకాశం ▶2లో

జనసేన ఎమ్మెల్యే బాలరాజుపై పవన్ కల్యాణ్ సీరియస్.. విచారణకు కమిటీ

పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుపై విచారణకు కమిటీ
జనసేన అధినేత పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు జారీ
బాలరాజు వ్యవహారశైలిపై తీవ్ర అసంతృప్తితో ఉన్న పవన్
గతంలో హెచ్చరించినా తీరు మారకపోవడంతో ఆగ్రహం
కమిటీ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయని ప్రకటన



(షణ్ముఖ వెలుగు, అమరావతి,అక్టోబర్ 09)

జనసేన పార్టీకి చెందిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుపై వస్తున్న ఆరోపణల వ్యవహారంపై డిప్యూటీ సీఎం, పార్టీ అధినేత పవన్ కల్యాణ్ తీవ్రంగా స్పందించారు. బాలరాజుపై వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపేందుకు పవన్ కల్యాణ్ ఒక ఉన్నత స్థాయి కమిటీని నియమిస్తున్నట్లు జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ నిర్ణయం పార్టీలో అంతర్గతంగా కలకలం రేపుతోంది.గత కొంతకాలంగా ఎమ్మెల్యే బాలరాజు వ్యవహారశైలి, పనితీరుపై పవన్ కల్యాణ్ తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఇటీవల మీడియాలో ఆయనపై ఆరోపణలు రావడంతో ఈ వ్యవహారాన్ని ▶2లో

బీసీలకు 34 శాతం రిజర్వేషన్లే మా లక్ష్యం



బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించడమే లక్ష్యం
కోర్టు కేసులతో వైసీపీ అడ్డుకుంటోందని ఆరోపణ
బీసీల సంక్షేమానికి టీడీపీ కట్టుబడి ఉందని వెల్లడి
34 శాతం రిజర్వేషన్ల కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించిన కూటమి ప్రభుత్వం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,అక్టోబర్ 09)

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిని వైసీపీ అడ్డుకుంటోందని పెనమలూరు ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ ఆరోపించారు. కోర్టుల్లో కేసులు వేయిస్తూ బీసీలకు న్యాయం జరగకుండా వైసీపీ కుట్ర చేస్తోందని విమర్శించారు. శుక్రవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.బీసీల రాజకీయ, సామాజిక, ఆర్థిక అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి కట్టుబడి ఉందని కృష్ణప్రసాద్ స్పష్టం చేశారు. పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ ఎన్టీ రామారావు బీసీలకు 20 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే, ఆ తర్వాత చంద్రబాబు ▶2లో

స్థానిక ఎన్నికలు ఆపేందుకు వైసీపీ కుట్ర



ఎన్నికలు జరగకపోతే రూ. 12,500 కోట్ల కేంద్ర నిధులు ఆగిపోతాయని వెల్లడి
బీసీలకు 34% రిజర్వేషన్లు ఇచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టీకరణ
గతంలో వైసీపీయే రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించిందని విమర్శ
ఓటమి భయంతోనే వైసీపీ కోర్టులకు వెళ్లి ఎన్నికలను అడ్డుకుంటోందని వ్యాఖ్య

(షణ్ముఖ వెలుగు, అమరావతి,అక్టోబర్ 09)

వైసీపీ స్థానిక సంస్థల ఎన్నికలను అడ్డుకునేందుకు కుట్రలు పన్నుతోందని, తద్వారా రాష్ట్రానికి రావాల్సిన రూ. 12,500 కోట్ల ఆర్థిక సంఘం నిధులను నిలిపివేయాలని చూస్తోందని రాష్ట్ర ఎక్సైజ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

స్వర్గీయ ఎన్టీఆర్ బీసీలకు రాజకీయ రిజర్వేషన్ల పునాది వేయగా, ముఖ్యమంత్రి చంద్రబాబు వాటిని 34 శాతానికి పెంచి ▶2లో

శ్రీ లక్ష్మీ అమ్మవారి సేవలో జూలకంటి శరన్నవరాత్రుల ఉత్సవాల పై సమీక్ష





(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, అక్టోబర్ 9)

అడిగొప్పల శ్రీ నిదానంపాటి శ్రీ లక్ష్మీ అమ్మవారిని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం రానున్న దసరా ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో నిర్వహించే శరన్నవరాత్రి ఉత్సవాలను ఆలయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏర్పాట్లును సమీక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు లింగా బ్రహ్మయ్య, మునిగోటి సత్యానారాయణ, యాగంటి వెంకటేశ్వర్లు, గరిణే రమేష్, యాగంటి నరేష్, కొమెరా దుర్గారావు, జక్కా రమేష్, వలి, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

మాన్యవర్ కాన్షిరాం పోరాటమే స్ఫూర్తి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 9)

బహుజనుల రాజ్యాధికారం కోసం కాన్షిరామ్ పోరాటం పూర్తిగా తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గంజి గోపిరాజు పేర్కొన్నారు. కాన్షిరం వర్ధంతి సందర్భంగా ఒంగోలు భాగ్యనగర్ లోని బహుజన సమాజ్ పార్టీ కార్యాలయంలో కాన్షీరామ్ వర్ధంతి సభ నిర్వహించారు. సభలో తొలుత కాన్షిరాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రకాశం జిల్లా అధ్యక్షులు గంజి గోపిరాజు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయం మేరకు బహుజనులకు రాజ్యాధికారం కొరకు బహుజన సమాజ్ పార్టీని స్థాపించి అనతి కాలంలోనే ఉత్తరప్రదేశ్‌లో అధికారం తీసుకురావడంతో భారత దేశం లో అణగారిన వర్గాలలో ఆత్మ స్థైర్యాన్ని నింపిన మహానుభావులు కాన్షిరాం అని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తున్న అన్ని రాజకీయ పార్టీ లు బిసి లకు అధిక ప్రాధాన్యత ఇచ్చి 50% సీట్లలో వారికీ రిజెర్వేషన్ కల్పించాలని ఆయన అన్నారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలలో బిసి లకు బహుజన సమాజ్ పార్టీ అధిక సంఖ్య లో సీట్లు కేటాయించడానికి సిద్ధంగా ఉందని అన్నారు. ప్రకాశం జిల్లాలో పోటీ చేయదలచుకున్నవారు, అంబేద్కర్ ఆలోచన పరులు 8309909678 అనే నంబర్‌లో కాని, బిఎస్పి కార్యాలయంలో కాని సంప్రదించవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్లమెంట్ ఇంచార్జ్, న్యాయవాది డాక్టర్ నూకతోటి రవికుమార్, ఆఫీస్ ఇంచార్జ్ యర్రయ్య, కొమ్ము శామ్యూల్, తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

రైతులు పంట గురించి ఆలోచించాలే తప్ప ఆందోళన చెందకూడదు

రాష్ట్రవ్యాప్తంగా 16.48 లక్షల ఎకరాలను 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించామని, ప్రకాశం జిల్లాలోనే 3,304 ఎకరాల భూ సమస్యలను పరిష్కరించి 7,980 కుటుంబాల ఆశలను నిజం చేశామని తెలిపారు. గర్భకండ్రిగ వంటి ఏళ్లనాటి భూములకు సైతం విముక్తి కల్పించామన్నారు. భూ రికార్డులన్నీ డిజిటలైజ్ చేసి, బ్లాక్‌చైన్ టెక్నాలజీతో భద్రపరిచామని, రైతులు తమ ఇంటి నుంచే తమ భూమి వివరాలను ఫోన్‌లో చూసుకోవచ్చని చెప్పారు. ప్రతి నెలా 9వ తేదీన ఈ కార్యక్రమ పురోగతిని తానే స్వయంగా సమీక్షిస్తానని, అవినీతికి ఆస్కారం లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు.

ప్రాజెక్టులకు శంకుస్థాపన.. అభివృద్ధికి బాటలు

ఈ పర్యటనలో భాగంగా, ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పోతుల చెంచయ్య పాలేరు రిజర్వాయర్ నిర్మాణానికి, పాలేరు నదిపై హైలెవల్ వంతెన నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టుల ద్వారా 9,500 ఎకరాలకు సాగునీరు, 15 గ్రామాల్లోని 30,000 మందికి తాగునీరు అందుతుందని తెలిపారు. వెలిగొండ ప్రాజెక్టు ఫేజ్-1ను నీళ్లు విడుదల చేశాకే జాతికి అంకితం చేశామని, ఫేజ్-2ను కూడా పూర్తి చేసి ఏటా నీళ్లిచ్చే బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాబోయే మూడేళ్లలో రూ.36 వేల కోట్లతో 35 ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. రామాయపట్నం పోర్టును వేగంగా పూర్తి చేస్తున్నామని, బీపీసీఎల్ రూ.50 వేల కోట్ల పెట్టుబడితో ఈ ప్రాంత రూపురేఖలు మారనున్నాయని అన్నారు. దోనకొండను కీలక పారిశ్రామిక టౌన్‌షిప్‌గా తీర్చిదిద్దుతామని ప్రకటించారు.

వేదికపైనే 'పబ్లిక్ ఆడిట్'.. అధికారులకు చురకలు

ఈ సభలో అందరి దృష్టినీ ఆకర్షించిన ప్రధాన ఘట్టం.. చంద్రబాబు వేదికపైనే నిర్వహించిన 'పబ్లిక్ ఆడిట్'. జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులను వేదికపైకి పిలిచి, ప్రజా స్పందన ఆధారంగా రూపొందించిన పనితీరు గణాంకాలను (పెర్ఫార్మెన్స్ డేటా) చదివి వినిపించారు. రాష్ట్ర సగటుతో పోలిస్తే ప్రకాశం జిల్లా, కొండేపి నియోజకవర్గం ఏయే అంశాల్లో వెనుకబడి ఉందో అంకెలతో సహా వివరించారు.

ముఖ్యంగా తాగునీటి సరఫరా (-7.93%), రవాణా శాఖ పన్నులు (-7.32%), రీ-సర్వే (-7.53%), అంగన్‌వాడీ సేవలు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వంటి అంశాల్లో ప్రతికూల పనితీరుపై అధికారులను నేరుగా ప్రశ్నించారు. "మీరు సరిగా పనిచేయకపోతే ప్రజలు నన్ను నిందిస్తారు. మీవల్ల నేను మాట పడాలా? పనితీరు మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవు" అని తీవ్ర స్వరంతో హెచ్చరించారు. అదే సమయంలో గృహ నిర్మాణం (హౌసింగ్), ఇసుక సరఫరా, మత్స్యకార భరోసా వంటి అంశాల్లో మెరుగైన పనితీరు కనబరిచిన అధికారులను అభినందించారు.

నాలుక చెప్పిందని కాకుండా, మంచి ఆహారం తీసుకోవాలి

రాష్ట్ర ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చంద్రబాబు తెలిపారు. ఆరోగ్యమే అసలైన సంపద అని, తాను రోజూ మూడు కోడిగుడ్లలోని తెల్లసొనతో చేసిన ఆమ్లెట్ తింటానని, అదే తన ఆరోగ్య రహస్యమని చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ వంటగదినే ఔషధశాలగా మార్చుకోవాలని, నాలుక చెప్పిందని కాకుండా శరీరానికి ఏది మంచిదో అదే తినాలని సూచించారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరి ఆరోగ్య రికార్డులను డిజిటలైజ్ చేసి, సరైన సమయంలో మందులు వేసుకునేలా గుర్తుచేసే వ్యవస్థను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

సంక్షేమం, రాజకీయ అంశాలపై వ్యాఖ్యలు

ఎన్డీఏ ప్రభుత్వం డబుల్ ఇంజన్ సర్కార్ వేగంతో పనిచేస్తోందని, త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచి త్రిబుల్ ఇంజన్ సర్కార్‌తో రాష్ట్రాన్ని మరింత వేగంగా అభివృద్ధి పథంలో నడిపిస్తామని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ పథకాలైన పెన్షన్ల పెంపు, తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏటా మూడు ఉచిత సిలిండర్లు, అన్నదాత సుఖీభవ వంటివి విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశాన్ని ప్రస్తావిస్తూ, తాము 34 శాతానికి పెంచితే, ప్రత్యర్థులు కోర్టులకు వెళ్లి అడ్డుకున్నారని ఆరోపించారు. కోర్టు తీర్పు ఎలా ఉన్నా, పార్టీపరంగా 34 శాతం కంటే ఎక్కువ సీట్లు బీసీలకు ఇచ్చి వారి రాజకీయ ఎదుగుదలకు అండగా ఉంటామని స్పష్టం చేశారు.

నేను నీతిమంతుడిగా ఉంటే సరిపోదు

నీతివంతమైన రాజకీయాలు చేయడమే తన లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. "నేను నీతివంతుడిగా ఉంటే సరిపోదు, నా కింద పనిచేసే అధికార యంత్రాంగం, రాజకీయ నాయకులు కూడా అవినీతికి దూరంగా ఉండాలి. చిత్రగుప్తుడిలా అందరి ఖాతాలను రాసుకుంటున్నాను. ప్రజలకు ఇబ్బంది కలిగించే ఎవరినైనా ఉపేక్షించేది లేదు. పిల్లి కళ్లు మూసుకొని పాలు తాగితే ఎవరికీ తెలియదనుకోవడం భ్రమ. నేను 360 డిగ్రీల కోణంలో అందరినీ గమనిస్తున్నాను" అని హెచ్చరించారు. ప్రజాసేవకుడిగా ప్రజల బాగోగులే తనకు ముఖ్యమని, దేశభక్తిని, రాష్ట్రంపై అభిమానాన్ని పిల్లలకు చిన్నతనం నుంచే నేర్పించాలని కోరారు. అంతిమంగా, ఆర్థిక అసమానతలు లేని సమాజాన్ని నిర్మించడమే తన ఆశయమని చంద్రబాబు పునరుద్ఘాటించారు.

నిఘా నీడలో దిల్లీ.. అపాయింట్‌మెంట్లు రద్దు చేసుకున్న అమిత్ షా

ఉండడంతో.. దిల్లీలోని 57 మెట్రో స్టేషన్లను రెండు రోజుల పాటు మూసివేయాలని మెట్రో రైల్ కార్పొరేషన్‌ను పోలీసులు కోరారు. శనివారం న్యూదిల్లీ- హజ్రత్ నిజాముద్దీన్ రైల్వే స్టేషన్ల మధ్య కొన్ని గంటల పాటు రైలు సర్వీసులను రద్దు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ నివాసం, ఈసీ కార్యాలయం వద్ద జడ్ం భద్రతతో పాటు అదనపు సిబ్బందిని మోహరించారు. మరోవైపు దిల్లీకి వస్తోన్న తమ కార్యకర్తలను పోలీసులు నాగ్‌పుర్, భోపాల్ రైల్వే స్టేషన్‌లలో అడ్డుకుంటున్నారని సీజేపీ ఆరోపించింది.

బీసీ రిజర్వేషన్లపై వెనక్కి తగ్గేది లేదు

ఈ సందర్భంగా వైసీపీపై మంత్రి విమర్శలు చేశారు. ప్రజాస్వామ్యంపై, ఎన్నికలపై వైసీపీకి నమ్మకం లేదని, గత రెండున్నరేళ్లలో ఆ పార్టీ ఎమ్మెల్యేలు ప్రజా సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడలేదని ఆయన ఆరోపించారు. చట్టపరంగా ఇబ్బందులు ఎదురైనా, తెలుగుదేశం పార్టీ పరంగా బీసీలకు సముచిత రాజకీయ అవకాశాలు కల్పిస్తామని పార్థసారథి హామీ ఇచ్చారు.

జనసేన ఎమ్మెల్యే బాలరాజుపై పవన్ కల్యాణ్ సీరియస్.. విచారణకు కమిటీ

అధిష్ఠానం సీరియస్‌గా తీసుకుంది. గతంలోనే బాలరాజును పార్టీ కార్యాలయానికి పిలిపించి, గిరిజన ప్రజలకు పారదర్శకమైన, నీతివంతమైన పాలన అందించాలని, వారి సేవకే అంకితం కావాలని పవన్ కల్యాణ్ వ్యక్తిగతంగా సూచించారు. అయినప్పటికీ ఆయన ప్రవర్తనలో మార్పు రాకపోవడంపై పవన్ తీవ్ర అసహనం, విసుగుతో ఉన్నట్లు పార్టీ ప్రకటనలో పేర్కొన్నారు. ఓవైపు 'అడవితల్లి బాట' వంటి కార్యక్రమాల ద్వారా గిరిజన ప్రాంతాల అభివృద్ధికి పార్టీ కృషి చేస్తుంటే, అదే గిరిజన ప్రాంతం నుంచి ఎన్నికైన ప్రజాప్రతినిధి వ్యవహారశైలిపై వస్తున్న ఆరోపణలు పార్టీకి ఇబ్బందికరంగా మారాయి. ఈ నేపథ్యంలోనే పవన్ కల్యాణ్ ఈ విచారణకు ఆదేశించినట్లు తెలుస్తోంది.

ఈ కమిటీ క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, వాస్తవాలను నిగ్గు తేల్చి, పార్టీ అధ్యక్షుడికి నివేదిక సమర్పించనుంది. ఆ నివేదిక ఆధారంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజుపై తదుపరి చర్యలు ఉంటాయని జనసేన పార్టీ స్పష్టం చేసింది. దీంతో బాలరాజు రాజకీయ భవిష్యత్తుపై ఉత్కంఠ నెలకొంది.

బీసీలకు 34 శాతం రిజర్వేషన్లే మా లక్ష్యం

దానిని 34 శాతానికి పెంచి వారి అభివృద్ధికి బలమైన పునాది వేశారని గుర్తుచేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అదే 34 శాతం రిజర్వేషన్లను అమలు చేసేందుకు సిద్ధమవుతుంటే, బీసీల సంక్షేమం ఇష్టం లేని వైసీపీ నాయకులు న్యాయస్థానాలను ఆశ్రయించి అడ్డంకులు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కొల్లు రవీంద్ర, అచ్చెన్నాయుడు, అయ్యన్నపాత్రుడు వంటి బీసీ నాయకులపై అక్రమ కేసులు బనాయించి వేధించారని కృష్ణప్రసాద్ విమర్శించారు. రిజర్వేషన్ల విషయంలోనూ రెండు పార్టీల వైఖరిలో స్పష్టమైన వ్యత్యాసం ఉందన్నారు. గతంలో హైకోర్టు ప్రతికూల తీర్పు ఇచ్చినప్పుడు వైసీపీ ప్రభుత్వం కేవలం 24 శాతం రిజర్వేషన్లకే పరిమితమైందని, కానీ కూటమి ప్రభుత్వం మాత్రం 34 శాతం రిజర్వేషన్ల కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించిందని వివరించారు.

బీసీల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అనేక సంస్కరణలు చేపడుతోందని ఆయన తెలిపారు. గౌడ సామాజిక వర్గానికి ఇచ్చిన హామీ మేరకు మద్యం దుకాణాలు, బార్ల కేటాయింపుల్లో 10 శాతం రిజర్వేషన్లు కల్పించామని పేర్కొన్నారు. చేనేత కార్మికులకు రూ. 25 వేల ఆర్థిక సాయంతో పాటు గత ప్రభుత్వ హయాంలోని బకాయిలను కూడా చెల్లిస్తున్నామని చెప్పారు. మత్స్యకారులకు వేట నిషేధ భృతిని రూ. 10 వేల నుంచి రూ. 20 వేలకు పెంచినట్లు వెల్లడించారు. బీసీలను ఉన్నత పదవుల్లో నిలబెట్టడమే టీడీపీ విధానమని, విద్యార్థి దశ నుంచే చంద్రబాబు బీసీ నాయకత్వాన్ని ప్రోత్సహిస్తూ వస్తున్నారని ఆయన ఈ సందర్భంగా కొనియాడారు.

స్థానిక ఎన్నికలు ఆపేందుకు వైసీపీ కుట్ర

వారి ఆత్మగౌరవాన్ని ఇనుమడింపజేశారని కొల్లు రవీంద్ర గుర్తుచేశారు. అయితే, గత ప్రభుత్వం కుట్రపూరితంగా కోర్టుల ద్వారా ఈ రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించి బీసీలకు తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు. దీనివల్ల దాదాపు 16,800 మంది బీసీలు రాజ్యాంగబద్ధమైన పదవులను కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల హామీ మేరకు 34 శాతం రిజర్వేషన్ల అమలుపై అసెంబ్లీలో తీర్మానం చేశామని, దీనిపై ఏర్పాటు చేసిన రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలోని బీసీ కమిషన్ నివేదిక త్వరలో ప్రభుత్వానికి అందనుందని మంత్రి తెలిపారు. స్థానిక సంస్థల పదవీకాలం ముగిసినందున 16వ ఆర్థిక సంఘం నిధులు సాధించాలంటే ఎన్నికల నిర్వహణ తప్పనిసరని, ఈ క్రమంలో ప్రభుత్వం ముందుకు వెళుతుంటే.. ఓటమి భయంతో వైసీపీ మరోసారి కోర్టులను ఆశ్రయించి ఎన్నికల ప్రక్రియను అడ్డుకోవాలని చూస్తోందని ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధికి కీలకమైన రూ.12,500 కోట్లు రాకుండా అడ్డుకోవడమే వారి దురుద్దేశమని విమర్శించారు.గత ఐదేళ్ల వైసీపీ పాలనలో గ్రామీణ వ్యవస్థ సర్వనాశనమైందని కొల్లు రవీంద్ర మండిపడ్డారు. రాజశేఖర్ రెడ్డి హయాం నుంచే బీసీల ఎదుగుదలను అడ్డుకుంటున్నారని, జగన్ పాలనలో తోట చంద్రయ్య, నందం సుబ్బయ్య వంటి బీసీ నేతల హత్యలు జరిగాయని ఆరోపించారు. ఇప్పుడు కల్లబొల్లి మాటలతో బీసీలను మభ్యపెట్టాలని చూస్తున్నారని, వారి నాటకాలను బీసీ సోదరులు ఎట్టిపరిస్థితుల్లోనూ నమ్మరని హితవు పలికారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వం బీసీ కార్పొరేషన్లకు నిధులు కేటాయిస్తోందని, నాయీ బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్, గీత కార్మికులకు మద్యం దుకాణాల్లో రిజర్వేషన్లు వంటి హామీలను నెరవేరుస్తోందని వివరించారు. చట్టపరంగా అన్ని అడ్డంకులను అధిగమించి బీసీలకు న్యాయం చేస్తామని, రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్నికలు నిర్వహించి తీరుతామని కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.

డేటా సెంటర్లను అడ్డుకునేందుకు వైకాపా కుట్రలు

కార్యాలయంలో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. 'డేటా సెంటర్ల వల్ల నీటి కొరత ఏర్పాడుతుందనే వాదన పూర్తిగా అవాస్తవం. ఇది ముమ్మాటికీ ప్రజల్ని తప్పుదోవ పట్టించే ప్రచారమే. విశాఖలో ఏర్పాటు చేయనున్న డేటా సెంటర్‌కు సముద్రంలో వృథాగా కలుస్తున్న గోదావరి జలాల్ని తరలిస్తారు' అని పేర్కొన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా అడ్డుకోవడమే వైకాపా ప్రధాన లక్ష్యమని దుయ్యబట్టారు.

రాజకీయాల్లో దివ్యాంగులకు ప్రాతినిధ్యం కల్పించాలి

(షణ్ముఖ వెలుగు, పొదిలి, అక్టోబర్ 9)

రాజకీయాల్లో దివ్యాంగులకు ప్రాతినిధ్యం కల్పించాలని నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి జిల్లా అధ్యక్షులు ముల్లా మదర్ వలి శుక్రవారం ఓ ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం 2025 డిసెంబర్ 3 న జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దివ్యాంగులకు స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లు, మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ లలో దివ్యాంగులకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం, రిజర్వేషన్ కల్పించేందుకు ప్రత్యేక చట్టపరమైన చర్యలు తీసుకుంటారని దివ్యాంగుల దినోత్సవం రోజున దివ్యాంగుల సమక్షంలో చెప్పటం జరిగిందన్నారు. కానీ నేటికీ అది అమలుకు నోచుకోలేదన్నారు. కొన్ని రోజులలో ఎన్నికల నోటిఫికేషన్ కూడా విడుదల చేస్తున్నందున ఇచ్చిన మాట వెంటనే నిలబెట్టుకోవాలని, దివ్యాంగులకు స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దివ్యాంగులు జనాభాలో ఒక ముఖ్యమైన భాగంగా ఉన్నప్పటికీ స్థానిక ప్రజాస్వామ్య వ్యవస్థలో వారి ప్రత్యక్ష రాజకీయ ప్రాతినిధ్యం చాలా పరిమితంగా ఉందన్నారు.



దివ్యాంగుల సమస్యలను వారే ప్రజా ప్రతినిధులుగా ఎన్నికై సంబంధిత సంస్థల్లో ప్రస్తావించే అవకాశాలు మరింత పెరగాల్సిన అవసరం ఉందన్నారు. భారత ప్రభుత్వం దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం దివ్యాంగులకు సమానత్వం, వివక్ష రహిత హక్కులు, రాజకీయ మరియు ప్రజా జీవితంలో భాగస్వామ్యం వంటి వాటిని రూపొందించిందన్నారు. అదే విధంగా భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 డి, 243 టి స్థానిక సంస్థల్లో వివిధ సామాజిక వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించడానికి రాష్ట్రాలకు చట్టపరమైన వ్యవస్థను రూపొందించాయన్నారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దివ్యాంగులకు కూడా స్థానిక స్వపరిపాలనా సంస్థల్లో తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేకంగా పరిశీలించాలని కోరారు. ప్రధానంగా గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లు, మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో దివ్యాంగులకు 5 శాతం సీట్లను రిజర్వ్ చేసే అంశాన్ని ప్రభుత్వం పరిశీలించాలని, రాజకీయ ప్రాతినిధ్యం రిజర్వేషన్ కల్పించే విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చట్ట ప్రకారం, సంబంధిత ఎన్నికల నిబంధనల్లో అవసరమైన సవరణలు చేయాలని, దివ్యాంగులకు ఎన్నికల్లో పోటీ చేసే సమయంలో సమాన అవకాశాలు కల్పించేందుకు అవసరమైన ఎన్నికల సౌకర్యాలు అందుబాటులో ఉండే పోలింగ్ కేంద్రాలు, ఇతర సహాయక చర్యలను దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం కల్పించాలని, అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం రోజు ఇచ్చిన మాటను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిలబెట్టుకోవాలని నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి జిల్లా అధ్యక్షులు ముల్లా మదర్ వలి ఆ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వి కృష్ణ, సయ్యద్ ఆరిఫా, రంగస్వామి, కాసింబి, కౌసర్, నరసింహారావు, రాధా, తదితరులు పాల్గొన్నారు.


ప్రకాశం


మార్కాపురం


బాపట్ల

షణ్ముఖ
తెలుగు
ప్రతి వార్త తెలుగు వైపు — తెలుగు దినపత్రిక
10.10.26 శనివారం



రైతులు హలాన్ని పట్టుకోవాలి అర్జీలు కాదు

రాజముద్రతో భూమికి భరోసా కల్పించాం

ఇప్పటికి 40.58 లక్షల పాస్ పుస్తకాల పంపిణీ
16.48 లక్షల ఎకరాలు 22ఏ జాబితా నుంచి తొలగింపు
కొండపిలో 2,915 ఎకరాల గర్భకండ్రిక భూ సమస్యల పరిష్కారం
రూ.166 కోట్లతో పాలేరు రిజర్వాయర్‌కు శంకుస్థాపన
ప్రకాశం జిల్లా మీ భూమి-మీహక్కు బహిరంగ సభలో సీఎం చంద్రబాబు



(షణ్ముఖ వెలుగు, కొండపి, అక్టోబ 9)

రైతులు హలం పట్టుకుని పొలానికి వెళ్లాలే తప్ప భూమి సమస్యల పరిష్కారం కోసం అర్జీలు పట్టుకుని అధికారుల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. భూమి రైతుదేనని, దానిపై హక్కు కూడా రైతుదేనని పేర్కొన్నారు. రాష్ట్రంలో భూ వివాదాలకు తావులేకుండా, పూర్తి పారదర్శకతతో హక్కులను పరిరక్షించేందుకు రీసర్వే ప్రక్రియను చేపట్టామని తెలిపారు. రీసర్వే 2.0 అనంతరం రాజముద్రతో కూడిన పటిష్టమైన భద్రతా ఫీచర్లతో కూడిన పట్టా దారు పాస్ పుస్తకాలనుపుస్తకాలను అందిస్తున్నామని చెప్పారు. ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గం నర్సింగోలులో శుక్రవారం నిర్వహించిన 'మీ భూమి-మీ హక్కు' గ్రామసభలో ఆయన రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలను పంపిణీ చేశారు. గత పాలనలో భూములకు భద్రత లేకుండా పోయిందని, ఆక్రమణలు, దందాలు, భూ వివాదాలతో రెవెన్యూ వ్యవస్థను దెబ్బతీశారని ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు 16.48 లక్షల ఎకరాలను 22ఏ జాబితా నుంచి తొలగించామని వెల్లడించారు. కంగుంది, అమలాపురం, శెట్టిపల్లి తదితర ప్రాంతాల్లో వివాదాల్లో ఉన్న 41 వేల ఎకరాలకు విముక్తి కల్పించామని చెప్పారు. ప్రకాశం జిల్లాలో నాలుగు మండలాల్లోని 2,315 ఎకరాల గర్భ కండ్రిక భూముల సమస్యలను కూడా పరిష్కరిస్తున్నామని వివరించారు. పట్టా దారు పాస్ పుస్తకాల పంపిణీ ప్రక్రియను స్వయంగా పర్యవేక్షించేందుకే ప్రతినెలా ప్రజల ముందుకు వస్తున్నానని చంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమం నక్రమంగా విమర్శించారు. ప్రజల ఆస్తులపై ఫొటోలు వేసుకుని, సర్వే రాళ్ల పై రాజకీయ నాయకుల బొమ్మలు పెట్టారని వ్యాఖ్యానించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు పేరుతో భూములపై వివాదాలు సృష్టించారని, అందుకే ఆ చట్టాన్ని రద్దు చేశామని తెలిపారు. గతంలో రాజకీయంగా వ్యతిరేకంగా ఉన్నవారి భూములను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం పూర్తయ్యేంత వరకూ రైతుల వద్దకు వస్తూనే ఉంటానని చెప్పారు. రాష్ట్రంలో ఏ ఒక్కరికీ అన్యాయం జరగకూడదనే ఉద్దేశంతోనే తాను స్వయంగా పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటున్నానన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 40.58 లక్షల పట్టా దారు పాస్‌పుస్తకాలను పంపిణీ చేశామని వెల్లడించారు. అక్టోబరులోనే 790 గ్రామాల్లో నాలుగు లక్షలకు పైగా రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలు అందించామని తెలిపారు. ఇంకా పంపిణీ చేయాల్సిన 51 లక్షల పాస్ పుస్తకాలకు నెలవారీ లక్ష్యాలను నిర్దేశించుకుని, అర్హులైన రైతులందరికీ అందిస్తామని చెప్పారు. చిట్టచివరి రైతు వరకూ పారదర్శకంగా హక్కు పత్రాలు అందించడమే లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు.

రూ.166 కోట్లతో పాలేరు రిజర్వాయర్...

ప్రకాశం జిల్లాలోని ప్రజలకు సాగు, తాగునీటి అవసరాలు తీర్చేందుకు పోతుల చెంచయ్య-పాలేరు రిజర్వాయర్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి తెలిపారు. 4లో



సమాజహితమే ఊపిరిగా బతికిన నిజమైన గళం

ఎలక్ట్రానిక్ మీడియా యోధుడు పింగళి భాను చంద్రశేఖర్

పొదిలి వర్కింగ్ జర్నలిస్ట్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సంతాప, సంస్మరణ సభ

వృత్తి ధర్మానికి ప్రాణం పోసిన జర్నలిస్టుగా తోటి పాత్రికేయుల కంటతడి

పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధుల సంతాపం

(షణ్ముఖ వెలుగు, పొదిలి, అక్టోబర్ 9)





నిరంతరం సమాజ హితం కోసం పరితపిస్తూ, ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న ప్రముఖ ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ పింగళి భాను చంద్రశేఖర్ అకాల మృతి జిల్లా జర్నలిస్టు వర్గాలను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆయన జ్ఞాపకార్థం పొదిలి వర్క్ ఇంటర్నేషనల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సంస్మరణ సభ ఉద్విగ్న వాతావరణంలో కన్నీటి నివాళుల మధ్య కొనసాగింది. ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా సంయుక్తంగా నిర్వహించిన ఈ సంతాప సభకు సీనియర్ పాత్రికేయులు బండి అశోక్ అధ్యక్షత వహించారు.ఎవార్త ఏదైనా ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతూ, ప్రజలకు వాస్తవాలను అందించడంలో భాను చంద్రశేఖర్ చూపిన అంకితభావం ఎనలేనిదని వక్తలు కొనియాడారు. కేవలం వార్తలు ఇవ్వడమే కాకుండా, సమాజంలో జరుగుతున్న పరిణామాలపై నిశితంగా స్పందిస్తూ బాధ్యతాయుతమైన జర్నలిజానికి ఆయన ప్రాణం పోశారని స్మరించుకున్నారు. విధి నిర్వహణలో నిత్యం బిజీగా ఉంటూ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల, ఆయన ఇంత చిన్న వయసులో మనందరికీ దూరమవడం జర్నలిజం రంగానికి, జిల్లా మీడియాకు తీరని లోటని నాయకులు భావోద్వేగానికి గురయ్యారు. సభకు పట్టణ ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి భాను చంద్రశేఖర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పొదిలి నగరపంచాయతీ కమిషనర్ రామ్మోహన్‌రావు, ఎస్ఐ సూరెడ్డి రాజేష్, రాష్ట్ర బిజెపి మహిళా మోర్చా సెక్రెటరీ బెల్లంకొండ విజయలక్ష్మి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, ఏఎంసి చైర్మన్ డాక్టర్ ఇమామ్ సాహెబ్, పొదిలి నగరపంచాయతీ క్లస్టర్ ఇన్‌ఛార్జి వరికుంట్ల అనిల్, బిట్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు, బిజెపి జిల్లా మోర్చా అధ్యక్షులు సయ్యద్ ఖాదర్ భాషా, టిడిపి నాయకులు ముల్లా షరీఫ్, వైసీపీ జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, మాజీ నగర పంచాయతీ అధ్యక్షురాలు షేక్ నూర్జహాన్ బేగం, హబీబుల్లా ఫౌండేషన్ చైర్మన్ కరిముల్లా బేగ్, విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయుడు దాసరి గురుస్వామి, తదితరులు పాల్గొని ప్రసంగించారు. భాను చంద్రశేఖర్ పవిత్ర ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలని వారి కుటుంబ సభ్యులకు ఈ దుఃఖాన్ని భరించే మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చప్పిడి శ్రీనివాసులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు. మిగతా 4లో

స్థానిక ఎన్నికల్లో బీసీలకు సముచిత స్థానం

బీసీలకు న్యాయం చేయడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం
రాజకీయంగా బలోపేతం చేసి..
రాజ్యాధికారంలో భాగస్వాములను చేస్తాం
ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

(షణ్ముఖ వెలుగు, పర్చూరు, అక్టోబర్ 9)



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు సముచిత స్థానం కల్పిస్తామని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు స్పష్టం చేశారు. బీసీల రాజకీయ ఎదుగుదలకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, అభ్యర్థుల ఎంపికలో వారికి ప్రాధాన్యం కల్పిస్తూ రాజకీయంగా మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. బీసీలకు న్యాయం చేయడం, వారికి రాజకీయ అవకాశాలు కల్పించి రాజ్యాధికారంలో భాగస్వాములను చేయడమే టీడీపీ లక్ష్యమని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. మిగతా 4లో


సీఎం చంద్రబాబు రైతు బిడ్డగా.. రైతుల కష్టాలు తీర్చుతున్నారు



రెండున్నరేళ్లలోనే కొండపి నియోజకవర్గంలో రూ.700 కోట్లకు పైగా అభివృద్ధి పనులు
కొండపి నియోజకవర్గానికి వెలిగొండ, సాగర్ జలాలు
సూపర్ ఎల్‌నినో సమయంలో నల్లమల సాగర్‌కి వెలిగొండ నీళ్లిచ్చిన వాటర్ మ్యాన్ సీఎం చంద్రబాబు
కొండపి ప్రజల ఆదరణ, సీఎం చంద్రబాబు ప్రోత్సాహం, దామచర్ల కుటుంబ సహకారంతో 3 సార్లు ఎమ్మెల్యేనయ్యా
మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

(షణ్ముఖ వెలుగు, జరుగుమల్లి, అక్టోబర్ 9)

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతు బిడ్డగా.. రైతుల కష్టాలు తీర్చుతున్నారని మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శుక్రవారం ప్రకాశం జిల్లా జరుగుమల్లి మండలం నర్సింగోలు గ్రామంలో జరిగిన మీ భూమి మీ హక్కు కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరై రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సభలో మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు రైతు బిడ్డగా రైతుల కష్టాలు తీర్చుతున్నారు. ప్రకాశం జిల్లాలో ఒకే రోజు 3,304 ఎకరాలకు సంబంధించిన భూ సమస్యలకు సీఎం చంద్రబాబు పరిష్కారం చూపారు. కొండపి, జరుగుమల్లి, మిగతా 4లో



రైతులు హలాన్ని పట్టుకోవాలి అర్జీలు కాదు రాజముద్రతో భూమికి భరోసా కల్పించాం

రూ.166.40 కోట్లతో రెండేళ్లలో పనులు పూర్తి చేస్తామని చెప్పారు. రిజర్వాయర్ ద్వారా 9,500 ఎకరాలకు సాగునీరు, 15 గ్రామాల్లో 35 వేల మందికి తాగునీరు అందుతుందని వివరించారు. పొన్నలూరు మండలం వేమూరుపాడు రహదారి, పాలేరు నదిపై వంతెన నిర్మాణానికి కూడా శంకుస్థాపన చేశామని తెలిపారు. రూ.28 కోట్లతో ఈ పనులను పూర్తి చేస్తామన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాకు వెలిగొండ ప్రాజెక్టు ద్వారా నీటిని తీసుకొచ్చామని చంద్రబాబు చెప్పారు. ఆ ప్రాజెక్టు రెండో దశను కూడా పూర్తిచేసి అన్ని ప్రాంతాలకు సాగు, తాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. నీరు అందుబాటులోకి రాకుండానే రిబ్బన్లు కట్ చేయడం, ప్రాజెక్టులను జాతికి అంకితం చేసినట్లు ప్రచారం చేసుకోవడం తమ విధానం కాదని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలోని 40 చిన్నా పెద్ద నదులను అనుసంధానించి నీటి గ్రిడ్‌ను ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. వంశధార నుంచి పెన్నా వరకు నదుల అనుసంధానం జరిగితే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు నీటిని అందించవచ్చన్నారు. గోదావరి నుంచి కావేరి వరకు అనుసంధానం జరిగితే నాలుగు రాష్ట్రాల్లో నీటి కొరతను అధిగమించే అవకాశం ఉంటుందని చెప్పారు. రూ.35 వేల కోట్లతో రాష్ట్రంలోని 36 ప్రాజెక్టులను మూడేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. భూగర్భ జలాల పెంపునకు కూడా పెద్దఎత్తున చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌తో ప్రకాశం అభివృద్ధి...

ఉమ్మడి ప్రకాశం జిల్లాతో పాటు రాయలసీమ జిల్లాలను ప్రపంచ స్థాయి ఉద్యానవన పంటల కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు కార్యాచరణ ప్రారంభించామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి పల్లె పండుగ ద్వారా రూ.11 వేల కోట్లు వెచ్చిస్తున్నామని తెలిపారు. విజయవాడ, విశాఖపట్నం, మంగళగిరి తదితర ప్రాంతాల్లో 60 వేల మందికి నివాస స్థలాలపై హక్కులు కల్పించామని, వాటి మార్కెట్ విలువ రూ.52 వేల కోట్లుగా ఉందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా మూడు లక్షల ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, అదనంగా మరో ఆరు లక్షల ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టనున్నామని వెల్లడించారు. జల్ జీవన్ మిషన్ 2.0లో భాగంగా అమరజీవి జలధార కింద రూ.31 వేల కోట్లతో ఇంటింటికీ కుళాయి ద్వారా తాగునీరు అందించే కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. యువతకు ఉద్యోగాలు కల్పించేలా రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొస్తున్నామని చంద్రబాబు చెప్పారు. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ రూ.1.5 లక్షల కోట్లతో రిఫైనరీ ఏర్పాటు చేస్తోందని సీఎం వెల్లడించారు. రామాయపట్నం పోర్టు గతంలోనే పూర్తి కావాల్సి ఉన్నా నిర్లక్ష్యానికి గురైందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పనులను వేగవంతం చేసి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తోందని పేర్కొ న్నారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనను సమన్వయం చేసుకుంటూ అన్ని ప్రాంతాలనూ అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.

బీసీలకు పార్టీ పరంగా 34 శాతం రిజర్వేషన్లు....

బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు నిర్ణయానికి సంబంధించి స్పందించిన ముఖ్యమంత్రి పార్టీ పరంగా వెనుకబడిన వర్గాలకు అండగా నిలుస్తామని ప్రకటించారు. టీడీపీకి బీసీలు వెన్నెముక అని, వారి సామాజిక, ఆర్థిక, రాజకీయ అభ్యున్నతికి పార్టీ ఎప్పుడూ కృషి చేసిందని చెప్పారు. గతంలో తాము తీసుకొచ్చిన 34 శాతం రిజర్వేషన్లు అమలు కాకుండా గొడ్డలి పార్టీ అడ్డంకులు సృష్టించిందని వాటిని 24 శాతానికి తగ్గించడం వల్ల అనేకమంది నష్టపోయారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. అయితే న్యాయస్థానాల తీర్పులతో ఆ రిజర్వేషన్ల అమలుకు ఆటంకం ఏర్పడిందన్నారు. సుప్రీంకోర్టు సంబంధిత జీవోను కొట్టివేసినప్పటికీ, పార్టీ పరంగా బీసీలకు 34 శాతం ప్రాతినిధ్యం కల్పించి అండగా ఉంటామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఓటమి తప్పదనే సర్ పేరిట స్థానిక ఎన్నికలను కూడా అడ్డుకోవాలన్న ఆలోచనతోనే గొడ్డలి పార్టీ కోర్టులకు వెళ్లిందని సీఎం ఆక్షేపించారు

ప్రజాభిప్రాయం ఆధారంగా పాలనలో మార్పులు...

ప్రజల బాగోగులే కూటమి ప్రభుత్వానికి ముఖ్యమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. దేవుడిని ప్రార్థించే సమయంలో కుటుంబానికి మంచి జరగాలని కోరుకోవడంతో పాటు, ప్రజలకు మేలు చేసే ప్రభుత్వ పనితీరుపైనా ఆలోచన చేయాలని ప్రజలకు సూచించారు. ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాల అమలుపై ప్రజల అభిప్రాయాలను ఫోన్ ద్వారా నేరుగా తెలుసుకుని, అవసరమైన మార్పులు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు, అధికారుల పనితీరును ఎప్పటికప్పుడు నమోదు చేసి, పారదర్శకతను పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రభుత్వ యంత్రాంగ సామర్థ్యాలను మరింత పెంచి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, డోలా బాల శ్రీవీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవికుమార్, నిమ్మల రామానాయుడు, అనగాని సత్యప్రసాద్‌తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో బీసీలకు సముచిత స్థానం

బీసీల రాజకీయ ప్రగతికి టీడీపీ బాటలు

బడుగు, బలహీన వర్గాలకు రాజకీయంగా చేయూతనిస్తూ, నాలుగు దశాబ్దాల క్రితమే బీసీలకు అధికారంలో వాటా కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని ఏలూరి గుర్తు చేశారు. 1987లో 20 శాతం, 1995లో 34 శాతం రిజర్వేషన్లకు సంబంధించిన నిర్ణయాలతో బీసీల రాజకీయ ప్రాతినిధ్యానికి పార్టీ ప్రాధాన్యమిచ్చిందన్నారు. బీసీల అభ్యున్నతి, రాజకీయ సాధికారత అనేవి తెలుగుదేశం పార్టీ విధానంలో అంతర్భాగమని ఎమ్మెల్యే ఏలూరి స్పష్టం చేశారు.

అభ్యర్థుల ఎంపికలో బీసీలకు ప్రాధాన్యం

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు తగిన ప్రాధాన్యం కల్పించే దిశగా తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. గ్రామస్థాయి నుంచి నాయకత్వాన్ని ప్రోత్సహిస్తూ, బీసీ వర్గాలకు రాజకీయంగా ఎదిగేందుకు మరిన్ని అవకాశాలు అందిస్తామని చెప్పారు. బీసీలు కేవలం ఓటు బ్యాంకుగా మిగిలిపోకూడదని, నిర్ణయాధికారంలోనూ, ప్రజాప్రతినిధులుగానూ కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.

బీసీల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కట్టుబాటు

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం బీసీల సంక్షేమం, అభివృద్ధి, రాజకీయ సాధికారతకు ప్రాధాన్యమిస్తోందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. అన్ని రంగాల్లో బీసీలకు సముచిత అవకాశాలు కల్పిస్తూ, వారి ఆర్థిక, సామాజిక, రాజకీయ అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సమాజంలో కీలక భాగస్వాములుగా ఉన్న బీసీలకు రాజకీయంగా న్యాయం జరగాలన్నదే తమ అభిమతమని ఏలూరి సాంబశివరావు స్పష్టం చేశారు. బీసీలకు ఇచ్చిన ప్రాధాన్యాన్ని కొనసాగిస్తూ, స్థానిక సంస్థల్లో వారికి సముచిత స్థానం కల్పించేందుకు తెలుగుదేశం పార్టీ చిత్తశుద్ధితో పనిచేస్తుందని భరోసా ఇచ్చారు.

సీఎం చంద్రబాబు రైతు బిడ్డగా.. రైతుల కష్టాలు తీర్చుతున్నారు



సింగరాయకొండ మండలాలతో పాటు మొత్తం ప్రకాశం జిల్లాలోని 4 మండలాలు, 8 గ్రామాల్లోని 2,915 ఎకరాల గర్భకండ్రిక భూముల సమస్యకు పరిష్కారం చూపారు. ఐదేళ్ళు అధికారంలో ఉన్న జగన్ గర్భ కండ్రిక భూముల సమస్యలు ఎందుకు పరిష్కరించలేదు?కూటమి ప్రభుత్వం వచ్చాక కొండపి నియోజకవర్గంలో 39 వేల మంది రైతులకు పట్టాదారు పసుపుస్తకాలు పంపిణీ చేశాం. రెండున్నరేళ్లలోనే కొండపి నియోజకవర్గంలో రూ. 700 కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేశాం, మరో రూ. 700 కోట్లతో ప్రజలకు సంక్షేమం అందించాం. సూపర్ ఎల్ నినో సమయంలో నల్లమల సాగర్ కి వెలుగొండ నీళ్లిచ్చిన వాటర్ మ్యాన్ సీఎం చంద్రబాబు. గత ఐదు ఏళ్ళు సంగమేశ్వర ప్రాజెక్టును పట్టించుకోకుండా వైసీపీ గాలికి వదిలిస్తే.... నేడు కూటమి ప్రభుత్వంలో టెండర్లు పూర్తి చేశాం, సిగ్గులేకుండా గొడ్డలి పార్టీ మాపై విమర్శలు చేయడం సిగ్గుచేటు. కొండపి నియోజకవర్గం లోని చివరి ప్రాంతాలైన పాలేరు, పాకల, బింగినపల్లిలకు వెలుగొండ జలాలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి జీవో ఇచ్చారు. ముసి నదికి సాగర్ జలాలు ఇచ్చేందుకు ఒంగోలు మేజర్ కెనాల్ నుంచి 6 టీఎంసీల నీరిచ్చేందుకు రూ. 50 లక్షలతో ఎస్కేప్ ఛానల్ మరియు కెనాల్ నిర్మాణానికి సీఎం చంద్రబాబు జీవోలిచ్చారు. కొండపి నియోజకవర్గానికి వెలుగొండ, సాగర్ జలాలు తీసుకొస్తున్న అపర భగీదరుడు సీఎం చంద్రబాబు. కొండపి ప్రజల ఆదరణ, సీఎం చంద్రబాబు ప్రోత్సాహం దామచర్ల కుటుంబం సహకారంతో 3 సార్లు ఎమ్మెల్యేనయ్యానని మంత్రి స్వామి అన్నారు. కొండపి నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణానికి మరికొన్ని నిధులు ఇవ్వాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని మంత్రి స్వామి కోరారు.





మండవ మాచర్ల ప్రీమియర్ లీగ్‌లో తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా పార్లమెంటరీ సెక్రెటరీ షేక్ జానీ బాషా సందడి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, అక్టోబర్ 9)

మాచర్ల పట్టణంలోని ఎస్‌కేబీఆర్ గ్రౌండ్‌లో ఉత్సాహభరితంగా కొనసాగుతున్న మండవ మాచర్ల ప్రీమియర్ లీగ్ ఎంపిఎల్ క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా శుక్రవారం జరిగిన 18వ మ్యాచ్‌కు ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి జానీ బాషా హాజరై టాస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వాహకులు, మండవ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ రవి క్రీడల అభివృద్ధి కోసం చేస్తున్న కృషిని, యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు తీసుకుంటున్న చొరవను జానీ బాషా అభినందించారు. క్రీడా పోటీలను నిర్వహించడంతో పాటు సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమని ఆయన తన ప్రసంగంలో పేర్కొన్నారు. యువతలో ప్రతిభను వెలికితీయడానికి, క్రమశిక్షణను పెంపొందించడానికి, స్నేహభావాన్ని బలోపేతం చేయడానికి ఇలాంటి క్రీడా వేదికలు ఎంతో దోహదపడతాయని వివరించారు...

క్రికెట్‌ను ఒక ఆటగా మాత్రమే కాకుండా యువతను ఏకం చేసే వేదికగా, సేవా కార్యక్రమాలను సమాజానికి చేరువ చేసే మార్గంగా తీర్చిదిద్దే ప్రయత్నమే మండవ మాచర్ల ప్రీమియర్ లీగ్ ప్రత్యేకత అని ఈ సందర్భంగా ఆయన ప్రసంగం ద్వారా వెల్లడించారు.

మైదానంలో క్రికెట్ ఉత్సాహం
సమాజంలో సేవా స్ఫూర్తి

మండవ రవి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ప్రీమియర్ లీగ్ మాచర్ల ప్రాంత యువతకు తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించేందుకు ఒక మంచి అవకాశాన్ని కల్పిస్తోంది. క్రీడలతో పాటు సామాజిక సేవకు ప్రాధాన్యతనిస్తూ ఇలాంటి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం యువతకు స్ఫూర్తిదాయకమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

సమాజహితమే ఊపిరిగా బతికిన నిజమైన గళం



















చిన్నగంజాం ఉప్పు రైతుల భవిష్యత్తు అగమ్య గోచరం

ఐదు వేల కుటుంబల జీవనానికి తీవ్రమప్పు

(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, అక్టోబర్ 9)

కేంద్ర ఉప్పు భూముల బదలాయింపు నేపథ్యంలో మండలంలోని వేలాది మంది పేద ఉప్పు రైతుల కుటుంబాల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చిన్నగంజాం మండల ఉపాధ్యక్షుడు మేడికొండ సునీల్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో చిన్నగంజాం కోఆపరేటివ్ సొసైటీ, రాజుబంగారుపాలెం కోఆపరేటివ్ సొసైటీలు ఉన్నాయని వాటీ పరిధిలో 494 ఎకారాలు భూమిలో రొండు వేల కుటుంబలు ఉపాధి పొందుతున్నారన్నారు.ఒక్కో రైతు వద్ద సుమారు 30 సెంట్ల నుంచి 50 సెంట్ల వరకు మాత్రమే సాగు భూమి ఉందని పేర్కొన్నారు. ఈ భూములను కేంద్ర ప్రభుత్వం 1964లో సంబంధిత సొసైటీలకు లీజుకు ఇచ్చిందని, ప్రతి 20 సంవత్సరాలకు లీజును పునరుద్ధరించుకుంటూ, లీజు చెల్లింపులు కొనసాగిస్తూ వస్తున్నారని సునీల్ వివరించారు. ఈ భూములపై రైతులు ఎన్నో సంవత్సరాలుగా ఉప్పు సాగు చేస్తూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఉప్పు సాగు పై ప్రత్యక్షంగా సుమారు 10,000 మంది, పరోక్షంగా మరో 15,000 మంది ఆధారపడి జీవిస్తున్నారని అంచనా, రైతులు, కూలీలు, రవాణా కార్మికులు, ఉప్పు వ్యాపారానికి అనుబంధంగా పనిచేసే అనేక కుటుంబాలకు ఇదే ప్రధాన జీవనాధారం అని ఈ ఉపాధి దెబ్బతింటే వేలాది కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొనే ప్రమాదం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సొసైటీల పరిధిలోని



మూలగానివారిపాలెం, ముస్నంవారిపాలెం, కొత్తపాలెం, శాంతినగర్, కుక్కలవారిపాలెం, రాజుబంగారుపాలెం, అమీర్‌నగర్, పెద్దగంజాం,పెదపల్లిపాలెం, అడివీదిపాలెం తదితర గ్రామాల రైతులు ఉప్పు సాగు ద్వారా వచ్చే ఆదాయంతో పిల్లలకు విద్య అందిస్తూ, కుటుంబ అవసరాలు తీర్చుకుంటూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ఈ ప్రాంతంలో ఉప్పు సాగు తప్ప ఇతర స్థిరమైన ఉపాధి అవకాశాలు పరిమితంగా ఉండటంతో, భూముల బదలాయింపు నిర్ణయం వారి జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం లీజుదారులకు చెల్లించాల్సిన పరిహారాన్ని నిర్ణయించేందుకు ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు కన్వీనర్‌గా కమిటీని ఏర్పాటు చేశారు. అయితే,ఆ కమిటీ రైతుల దీర్ఘకాలిక జీవనోపాధి, సాగు ఆధారాలు, సొసైటీల రికార్డులు, లీజు చరిత్రను కూడా సమగ్రంగా పరిశీలించాలని సునీల్ కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజల మనోభావాలను గౌరవించి, చిన్నగంజాం మండలంలోని పేద ఉప్పు రైతుల పరిస్థితిని ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకోవాలి. రైతులు, సొసైటీ ప్రతినిధులతో చర్చలు జరిపి, సంబంధిత రికార్డులు, లీజు నిబంధనలు, వర్తించే చట్టాలను పరిశీలించాలని డిమాండ్ చేసారు.ఉప్పు సాగుపై ఆధారపడి జీవిస్తున్న రైతులకు వారి భూముల్లోనే సాగు కొనసాగించే అవకాశం కల్పించేలా, సాధ్యమైన చట్టబద్ధమైన మార్గాలను పరిశీలించి, ఆ భూములను రైతుల ప్రయోజనాలకు అనుగుణంగా కొనసాగించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విన్నవించారు. రైతుల వాదనలు వినకుండా వారి జీవనోపాధిని దెబ్బతీసే తుది నిర్ణయాలు తీసుకోరాదని ఆయన విజ్ఞప్తి చేశారు. పేద రైతుల భవిష్యత్తును, వారి పిల్లల చదువులను, వేలాది కుటుంబాల జీవనాధారాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి న్యాయబద్ధమైన పరిష్కారం చూపాలని డిమాండ్ చేసారు.

నేడు బద్వేల్‌లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఎఈఈ కే మేరి షర్మిలా రాణి



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, అక్టోబర్ 9)

స్థానిక 33/11 కేవి సబ్ స్టేషన్లలో అత్యవసర మరమ్మత్తుల కారణంగా శనివారం బద్వేల్ పట్టణంతో పాటు పలు పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఏఈఈ) కే మేరి షర్మిలా రాణి తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆమె మాట్లాడుతూ నేడు రెండో శనివారం కావడంతో లైన్ల నిర్వహణ, సబ్ స్టేషన్ల మరమ్మత్తు పనులు చేపడుతున్నట్లు చెప్పారు. బద్వేల్, గుంతపల్లి, వెంకట శెట్టిపల్లి, కొత్తచెరువు, ఆర్టీవో సబ్ స్టేషన్ల పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని స్పష్టం చేశారు. మరమ్మత్తు పనులు వేగంగా పూర్తి చేసి, నిర్దిష్ట సమయానికి సరఫరాను పునరుద్ధరిస్తామని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యం కుళ్లాయప్ప, ఏఈఈ మేరి షర్మిలా రాణి, రూరల్ ఏఈ శివకుమార్ విజ్ఞప్తి చేశారు. నాలుగు గంటల పాటు సాగే ఈ విద్యుత్ కోతకు వినియోగదారులు, ప్రజలు సహకరించాలని కోరారు. అనంతరం విద్యుత్ యధావిధిగా సప్లై ఇవ్వడం జరుగుతుందని ఇందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని వారు కోరారు

బెల్లంకొండ నగర్‌లో ఎమ్మెల్యే ముత్తుముల అశోకరెడ్డి జన్మదిన వేడుకలు





(షణ్ముఖ వెలుగు, పొదిలి, అక్టోబర్ 9)

బెల్లంకొండ నగర్‌లో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం బిట్స్ కాలేజీ అధినేత, లక్ష్మీ మాధవ స్వామి దేవస్థానం చైర్మన్ డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అభివృద్ధి ప్రధాతగా గిద్దలూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకుని వెళుతున్నారన్నారు. అశోక్‌రెడ్డి కోటి కాంతుల చిరునవ్వుతో ప్రజలకు మరింత సేవ చేయడానికి భగవంతుడు ఎన్నటికీ తరగని ఆయురారోగ్యములు ప్రసాదించాలని కోరుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా జన్మదిన కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి మహిళా మోర్చా కార్యదర్శి బెల్లంకొండ విజయలక్ష్మి, కంబాలపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు కల్లూరి రవికుమార్‌రెడ్డి, బిజెపి మార్కాపురం జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షులు సయ్యద్ ఖాదర్ భాష, పొదిలి జనసేన పార్టీ యూత్ నాయకులు గురువిశెట్టి భార్గవ నాయుడు, జావిద్, ఎన్‌డిఏ కూటమి అభిమానులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఏలూరి కృషి ఫలితం

పర్చూరుకు 90 టన్నుల పశువుల దాణా మంజూరు

తీవ్ర వర్షాభావ నేపథ్యంలో పశుపోషకులకు ఊరట

పశుసంపద పరిరక్షణకు ప్రాధాన్యం.. రైతులకు అండ

నియోజకవర్గ పశుపోషకుల సంక్షేమానికి మరో ముందడుగు

(షణ్ముఖ వెలుగు, పర్చూరు, అక్టోబర్ 9)



పల్లెల్లో పశువంటే కేవలం ఆదాయ వనరు కాదు, ఇంట్లో మనిషితో సమానం. తెల్లవారుజామున పాలధారై, కష్టకాలంలో కుటుంబానికి ఆసరాగా నిలిచే ఆ మూగజీవాలు ఆకలితో అలమటిస్తుంటే రైతు గుండె తల్లడిల్లుతుంది. వానలు కరవై, కరవు ఛాయలు అలుముకున్న ఈ వేళ అలాంటి పశుపోషకులకు ఊరటనిస్తూ కూటమి సర్కార్ పర్చూరు నియోజకవర్గానికి అదనంగా 90 టన్నుల పశువుల దాణా మంజూరు చేసింది. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చేసిన విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం ఈ కేటాయింపు చేసింది. ఎల్‌నినో ప్రభావ, పరిస్థితుల్లో ఇది పశు పోషకులకు ఎంతగానో ఉపయోగపడనుంది.

వర్షాభావంతో తీవ్రమైన దాణా కొరత

నియోజకవర్గంలో అత్యధికులు పశుసంపద ద్వారా వచ్చే ఆదాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. అయితే వర్షాలు కురవకపోవడం, ఇటీవలి పర్యావరణ, ఆర్థిక పరిస్థితుల ప్రభావంతో నాణ్యమైన దాణా, పచ్చిమేత కొరత తీవ్రమైంది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న దాణా పశువుల పోషకాహార అవసరాలకు ఏమాత్రం సరిపోవడం లేదు. సరైన పోషణ లేక పాల ఉత్పత్తి గణనీయంగా పడిపోతోంది. పాడి పశువుల్లో ఆరోగ్య సమస్యలు పెరగడమే కాకుండా, వ్యాధుల బారిన పడే ప్రమాదమూ అధికమైంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ నిర్ణయం పశుపోషకుల జీవనోపాధికి ఊతమివ్వనుంది.

మంత్రికి ఎమ్మెల్యే లేఖ.. వెంటనే స్పందన...

ఎల్‌నినో ప్రభావం, ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి అభివృద్ధి, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు లేఖ రాశారు. నియోజకవర్గంలోని ఆరు మండలాలైన మార్టూరు, పర్చూరు, కారంచేడు, ఇంకొల్లు, చినగంజాం, యద్దనపూడిలకు ఒక్కో మండలానికి 15 టన్నుల చొప్పున మొత్తం 90 టన్నుల అదనపు దాణా మంజూరు చేయాలని కోరారు. దీనిపై మంత్రి వెంటనే స్పందించి అదనపు దాణాను మంజూరు చేశారు.

పశుసంపద పరిరక్షణకు ప్రాధాన్యం

కరవు పరిస్థితుల్లో పశువులను కాపాడుకోవడం రైతులకు సవాలుగా మారిన తరుణంలో, ఈ దాణా మంజూరు వారికి పెద్ద ఆసరాగా నిలవనుంది. పశువుల ఆరోగ్య పరిరక్షణతో పాటు పాల ఉత్పత్తి పెరిగి, పశుపోషకులకు గణనీయమైన ఊరట లభించనుంది. పాడి రైతు నిలబడితేనే పల్లె ఆర్థిక వ్యవస్థ నిలబడుతుందన్న నమ్మకంతో, పశుపోషకుల ప్రయోజనాలే లక్ష్యంగా, రైతన్నకు అండగా ఎమ్మెల్యే ఏలూరి చేసిన ఈ కృషి నియోజకవర్గ పశుపోషకుల సంక్షేమానికి మరో ముందడుగుగా నిలిచింది.దాణా మంజూరు పట్ల పశుపోషకులు, రైతులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే ఏలూరికి కృతజ్ఞతలు తెలిపారు.

104 సంచార ఆరోగ్య శిబిరాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన నోడల్ అధికారి



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, అక్టోబర్ 9)

మండలంలోని చిన్నగంజాం2 ఆరోగ్య కేంద్రం నందు గ్రామస్తులకు ఉచిత సేవలు అందిస్తోన్న 104 సంచర ఆరోగ్య శిబిరాన్ని శుక్రవారం బాపట్ల జిల్లా నోడల్ అధికారి డాక్టర్ బివి బ్రహం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య శిబిరం జరుగుతున్న తీరుని పరిశీలించి రోగులకు అందుతున్న ఉచిత వైద్య సేవలు మరియు మందుల పంపిణీ వివరాలను వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా సంచర శిబిరం ఉపయోగపడుతుందని వారు కొనియాడారు. శిబిరానికి వచ్చిన ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా రక్త పరీక్షలు, బీపీ, షుగర్ వంటి ఉచిత తనిఖీలను వేగంగా పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ డాక్టర్ బివి బ్రహం, ఎమ్ఓ సిహేచ్. సిరి వెన్నెల, 104 ఓఇ సిహెచ్ కృపా సాగర్, 104 డిఇఓ పొదిలి రాఘవ, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుండే హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన అవసరం

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 9)



మండలం రామాయపట్నం గ్రామంలోని జెడ్‌పిహెచ్‌యస్ ప్రభుత్వ పాఠశాల నందు శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, ప్రకాశం జిల్లా దిశ వారి ఆదేశాల మేరకు లింక్ వర్కర్ స్కీమ్ వారి ఆధ్వర్యంలో హెచ్‌యం యన్ లక్ష్మోజీ సహకారంతో హెచ్ఐవి, ఎయిడ్స్, క్షయ వ్యాధి, సుఖ వ్యాధుల పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్‌యం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యార్థి దశనుండి హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండాలని, ఎవ్వరు కూడ చెడు వ్యసనాలకు బానిసలు కాకూడదని, ముఖ్యంగా యువత డ్రగ్స్ కు బానిసలై వారి జీవితాలు నాశనం చేసుకుంటున్నారని తెలియజేశారు. స్థానిక లింక్ వర్కర్ వీరమల్లు రవీంద్ర మాట్లాడుతూ హెచ్ఐవి అంటువ్యాధి కాదు అని అంటించుకునే వ్యాధి అని, హెచ్ఐవి ఒకరి నుండి మరొకరికి నాలుగు మార్గాలు ద్వారా వ్యాప్తి చెందుతుందన్నారు. హెచ్ఐవి పరీక్షలు అన్ని ప్రభుత్వ హాస్పిటల్స్‌లో ఐసిటిసి సెంటర్స్‌లో ఉచితంగా అందుబాటులో ఉన్నాయన్నారు. హెచ్ఐవితో జీవిస్తున్న వారికి ప్రభుత్వం వారు ప్రతి నెలా ఉచితంగా ఏఆర్‌టి మందులు పంపిణీ చేస్తున్నారన్నారు. ఏఆర్‌టి మందులు వాడిన ఎడల, వారి జీవిత కాలం పెరుగుతుందని, క్షయ వ్యాధి అంటూ వ్యాధి అని, క్షయ వ్యాధికి సక్రమంగా మందులు వాడిన ఎడల ఈ వ్యాధి పూర్తిగా నయం అవుతుందన్నారు. సుఖ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌యం, యంఎల్‌హెచ్‌పి కె రమ్య, ఏయన్‌యం గుండెమడుగుల సుమతి, ఉపాధ్యాయురాలు కె సుబ్బలక్ష్మి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



తౌషిక్‌ది ముమ్మాటికీ హత్యే

వార్డెన్ బాబ్జీ హత్యకు పాల్పడ్డారని, మరో వార్డెన్ ప్రవీణ్ సహకరించారని మందా కృష్ణ మాదిగ ఆరోపణ

యాజమాన్యానికి కొమ్ము కాస్తున్న మాగుంట, ఉగ్ర మాగుంట, ఉగ్ర స్పందించాలి
సీబీఐ విచారణకు మందా కృష్ణ మాదిగ డిమాండ్
నిందితులను అరెస్టు చేసి నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని డిమాండ్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 9)

తౌషిక్ (కౌశిక్)ది ఆత్మహత్య కాదని, ముమ్మాటికీ హత్యేనని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందా కృష్ణ మాదిగ ఆరోపించారు. బాలుడి మృతిని ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు కట్టుకథలు అల్లి, వాస్తవాలను మరుగునపరిచే ప్రయత్నం చేశారని విమర్శించారు. ఈ ఘటనలో ఆరోపణలు ఎదుర్కొంటున్న వార్డెన్లు బాబ్జీ, ప్రవీణ్‌ల పాత్రపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. శుక్రవారం ఒంగోలు అంబేద్కర్ భవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

సింగరాయకొండ శ్రీచైతన్య నవోదయ విద్యాసంస్థలో బాలుడి మృతి ఘటనకు సంబంధించి తమ వద్ద ఆధారాలు ఉన్నాయన్నారు. తమకు లభ్యమైన సీసీటీవీ దృశ్యాలు, ఇతర సమాచారాన్ని పరిశీలిస్తే అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని మందా కృష్ణ తెలిపారు. ముఖ్యంగా సాయంత్రం 5.05 గంటల నుంచి 5.40 గంటల మధ్య ఏం జరిగిందో సమగ్రంగా విచారించి వాస్తవాలను వెలికితీయాలని కోరారు. సీసీటీవీ ఫుటేజీలు మాయమయ్యాయన్న ఆరోపణలపైనా దర్యాప్తు జరపాలన్నారు. వార్డెన్లు బాబ్జీ, ప్రవీణ్ కదలికలు, బాలుడి మృతదేహాన్ని తరలించిన తీరుపై అనుమానాలున్నాయని పేర్కొన్నారు. ఈ అంశాలపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి, ఆధారాల మేరకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

యాజమాన్యం పాత్రపైనా విచారణ జరపాలి....

కేసును ఆత్మహత్యగా చిత్రీకరించి శ్రీచైతన్య విద్యాసంస్థ యాజమాన్యాన్ని కాపాడేందుకు ప్రయత్నాలు జరిగాయని మందా కృష్ణ ఆరోపించారు. ఈ వ్యవహారంలో యాజమాన్యం పాత్రపైనా సమగ్ర విచారణ జరపాలన్నారు. ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి విద్యాసంస్థ యాజమాన్యానికి అండగా ఉన్నారంటూ ప్రచారం జరుగుతోందని పేర్కొన్నారు. ఈ ఘటనతో తనకు ఎలాంటి సంబంధం లేదని మాగుంట బహిరంగ ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల ఓట్లతో గెలిచిన ప్రజాప్రతినిధులు బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా వ్యవహరించాలని అన్నారు. ఈ వ్యవహారంపై స్పష్టత ఇవ్వకపోతే రాజకీయంగా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కనిగిరి ఎమ్మెల్యే, ఉమ్మడి ప్రకాశం జిల్లా టీడీపీ అధ్యక్షుడు ఉగ్ర నరసింహారెడ్డి బాధిత కుటుంబాన్ని ఎందుకు పరామర్శించలేదని మందా కృష్ణ ప్రశ్నించారు. ముస్లిం మహిళ తన కుమారుడిని కోల్పోయి న్యాయం కోసం పోరాడుతుంటే ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం ఏమిటని నిలదీశారు. ఈ ఘటనపై ప్రజాప్రతినిధులు తమ వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు

నెలల తరబడి న్యాయం కోసం పోరాటం...

తన కుమారుడికి న్యాయం చేయాలని బాధితురాలు మౌలాభి గత ఆరు, ఏడు నెలలుగా అధికారుల చుట్టూ తిరిగారని మందా కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకాశం జిల్లా పర్యటనలకు వచ్చిన సందర్భాల్లో కలిసేందుకు ప్రయత్నించినా అవకాశం దక్కలేదని ఆరోపించారు. రౌడీషీటర్ సాయికృష్ణను పరామర్శించిన ముఖ్యమంత్రి, న్యాయం కోసం ఎదురుచూస్తున్న బాధిత కుటుంబాన్ని ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు. ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి తనకు జరిగిన అన్యాయాన్ని వివరించినా ఇప్పటివరకు స్పందించలేదని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకాశం జిల్లా పర్యటన సందర్భంగా ఈ ఘటనపై స్పందించి, సమగ్ర విచారణకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని మందా కృష్ణ డిమాండ్ చేశారు. బాలుడి మృతి, అతని తల్లి మౌలాభి మరణ ఘటనలపై నిష్పక్షపాత దర్యాప్తు జరిపించాలని, సీబీఐతో విచారణ చేయించడంతోపాటు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని కోరారు. దర్యాప్తులో బాధ్యులుగా తేలిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

12న కలెక్టరేట్ వద్ద ధర్నా.....

బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12న ఒంగోలు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు మందా కృష్ణ ప్రకటించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు కులమతాలు, రాజకీయాలకు అతీతంగా ధర్నాలో పాల్గొని బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. తౌషిక్ మృతి, మౌలాభి మరణ ఘటనలపై నిష్పక్షపాత విచారణ జరిపి బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. సమావేశంలో తౌషిక్ తండ్రి సయ్యద్ అలీ, ముస్లిమ్ ఫెడరేషన్ నాయకులు సుల్తాన్, రషీద్,వినికె పార్టీ జిల్లా అధ్యక్షులు ఆదినారాయణ, సిపిఐ న్యూ డెమోక్రసీ నాయకులు ఆర్ మోహన్,ఎస్ఎఫ్ఐ నాయకులు సిహెచ్ వినోద్, రైతు కూలీ సంఘం నాయకులు కోడూరి నాయకులు నాంచార్లు, విద్యార్థి జెఏసి రాష్ట్ర నాయకులు జగదీష్, ముస్లిమ్ డెవలప్మెంట్ సొసైటీ నాయకులు భాషా తదితరులు పాల్గొన్నారు.

చారిత్రక నవలా చక్రవర్తి ముదిగొండ శివప్రసాద్‌కు ఘన నివాళులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 9)

అల్లూరు కథలతో తన జన్మస్థానమైన అల్లూరు ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన ఘనత చారిత్రక నవలా చక్రవర్తి డాక్టర్ ముదిగొండ శివప్రసాద్‌కు దక్కుతుందని పలువురు సాహితీవేత్తలు, అభిమానులు పేర్కొన్నారు. శుక్రవారం ఒంగోలు మస్తాన్ దర్గా సెంటర్లో ఏర్పాటు అయిన కార్యక్రమంలో ముదిగొండ శివప్రసాద్ చిత్రపటానికి పుష్పార్చనతో ఘన నివాళులర్పించారు. విశ్వ కళాభారతి అధ్యక్షులు నాదెండ్ల జ్వాలా ఉమామహేశ్వరశర్మ మాట్లాడుతూ ముదిగొండ శివప్రసాద్ బాల్యం అల్లూరు లోనే గడిచిందని అనంతర కాలంలో హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో చరిత్ర శాఖ ప్రొఫెసర్‌గా వ్యవహరించి ఎంతో మంది విద్యార్థులను చారిత్రక జ్ఞాన సంపన్నులుగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. శ్రీకృష్ణదేవరాయల భువన విజయం రూపకంలో ముదిగొండ శివప్రసాద్ మహామంత్రి తిమ్మరసుగా సమర్థవంతంగా పాత్ర పోషణ చేశారని తెలిపారు. ముదిగొండ శివ ప్రసాద్ పలు ప్రక్రియల్లో 80 కి పైగా గ్రంథాలను రచించారని వెల్లడించారు. ఆయన మృతి తెలుగు భాషా సాహిత్య సంస్కృతులకు తీరని తెలిపారు. అక్షర సాహితీ సమితి అధ్యక్షులు ఎంవివిఎస్ శాస్త్రి మాట్లాడుతూ బాల్యం నుండే ఉపాధ్యాయులు విద్యార్థుల మనసుల్లో సాహిత్య అభిరుచిని పెంపొందించాలని ముదిగొండ శివప్రసాద్ సిఎస్ఆర్ శర్మ కళాశాలలో విద్యను అభ్యసించే రోజుల్లో ప్రముఖ సాహిత్యవేత్త తెలుగు అధ్యాపకులు డాక్టర్ ధారా రామనాథ శాస్త్రి లలిత కళల గురించి చెప్పిన విషయాలను ముదిగొండ శివప్రసాద్ చక్కగా ఆకళింపు చేసుకొని అనంతరకాలంలో తన సాహిత్య ప్రస్థానానికి చక్కటి బాటలు వేసుకున్నారని వివరించారు. ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వెంకట శ్రీనివాసులు, ముదిగొండ శివప్రసాద్‌కు రచయితల సంఘంతో ఉన్న అనుబంధాన్ని వివరించారు. కార్యక్రమంలో దగ్గుబాటి వెంకట్రావు, దగ్గుబాటి జ్యోతి, చిన్న సుబ్బారావు, బొజ్జా వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ శాంతారావు, పవన్, సుబ్బారావు, తదితరులు పాల్గొని ముదిగొండ శివప్రసాద్ స్మృతికి ఘనంగా నివాళులు అర్పించారు.

సీఎం సభకు భారీగా తరలి వెళ్లిన టిడిపి నాయకులు, కార్యకర్తలు





(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, అక్టోబర్ 9)

జరుగుమల్లి మండలం నర్సింగోలులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో జరుగుతున్న మీ భూమి-మీ హక్కు కార్యక్రమానికి మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో వెళ్లారు. మండల అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉదయం నుంచే వాహనాల్లో సభాపాంగ్రానికి చేరుకున్నారు.

ప్రజాస్వామ్యం పై వైసీపీ అణచివేత ధోరణి

ఎమ్మెల్యే జూలకంటి ప్రాథమిక హక్కులను హరించి, రాజ్యాంగం ఖూనీ

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, అక్టోబర్ 9)

ప్రజాస్వామ్యంపై వైసీపీ అణచివేత ధోరణిని రాష్ట్ర ప్రజలు మరవరని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం మండల పరిధిలోని పర్యటించిన ఆయన, మీ భూమి, మీ హక్కు పథకం ద్వారా రీ సర్వే లో ప్రభుత్వం మంజూరు చేసిన రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను రైతులకు అందజేశారు. ముందుగా రాజానగరం గ్రామంలో రెవిన్యూ శాఖ అధికారులు నిర్వహించిన నూతన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో 1215 పాసుపుస్తకాలను రైతులకు అందజేశారు. అనంతరం దుర్గి మండల కేంద్రంలోని వేణుగోపాల స్వామి వారి దేవస్థానం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 1426 నూతన పట్టాదారు పాసుపుస్తకాలను ఎమ్మెల్యే రైతులకు అందజేశారు. ఈ నేపథ్యంలో కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజలు వేసిన ఒక్క ఓటుతో ప్రజాప్రభుత్వం ఎన్నో ప్రయోజనకరమైన కార్యక్రమాలను చేపట్టిందని వివరించారు. ఒక్క ఓటు సంక్షేమాన్ని ఇంటికి నడిపించింది. వీధుల్లో అభివృద్ధిని పరుగులు పెట్టించింది. పచ్చని గ్రామాల్లో శాంతిని నెలకొల్పింది.., పట్టణాల్లో రౌడీలను తరిమికొట్టింది. రక్తసిక్తంగా మారి వ్యవస్థను మార్చి.. అహింసా మార్గంలో ప్రగతిని సాధిస్తోంది. విధ్వంసమైన ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టి పెట్టుబడులు తెచ్చి. ఉపాధి, ఉద్యోగావకాశాలను అందిస్తోందని జూలకంటి పునరుద్ఘాటించారు. జగన్ రెడ్డి దోపిడికి కాదేది అనర్హం అన్నట్లు ల్యాండ్, శ్యాండ్, మైన్, వైన్ వ్యవహారంలో వేల కోట్లు దోచుకున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో నియోజకవర్గంలో జల్ జీవన్ మిషన్, అమృత్ స్కీం ద్వారా తాగునీటి ప్రాజెక్టులు శరవేగంగా నిర్మాణం జరుగుతోందని వెల్లడించారు. త్వరలో వరకిపూడిశెల నిర్మాణ పనులకు భూమిపూజ జరుగుతోందని ధీమా వ్యక్తం చేశారు. కులాలు మతాలు మధ్య చిచ్చుపెట్టి, వేడుక చూడడం మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి పరిపాటిగా మారిందని దుయ్యపట్టారు. ప్రాథమిక హక్కులను హరించి. రాజ్యాంగం కూనీ చేసిన వైసీపీని స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరారు. రాష్ట్రంలో చంద్రబాబు, మాచర్ల నియోజకవర్గం తాను ప్రగతి కోసం పాటుపడుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు నిమ్మల శ్రీనివాసరావు, కూటమి పార్టీల నాయకులు యాగంటి మల్లికార్జునరావు, లింగా బ్రహ్మయ్య, మునిగోటి సత్యనారాయణ, జానికీ రామయ్య, పులి హరి, రుద్రాల రవి, తోటకూర శ్రీనివాసరావు, జక్కా రమేష్, వలి, ఆదినారాయణ, హనుమానాయక్, తదితరులు పాల్గొన్నారు.









ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు
స్వాగతం పలికిన ప్రజాప్రతినిధులు, అధికారులు
















(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, అక్టోబర్ 9)

నర్సింగోలు గ్రామంలో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను హెలిపాడ్ వద్ద మర్యాదపూర్వకంగా కలిసిన ప్రజా ప్రతినిధులు, అధికారులు ఆయనకు పూలబొకేలు అందజేసి ఘన స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, భారీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు, జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశి, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రకాశం, మార్కాపురం, బాపట్ల జిల్లాల్లోని ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్‌రావు, ఉగ్ర నరసింహారెడ్డి, ఏలూరు సాంబశివరావు, ఎంఎం కొండయ్య యాదవ్, బిఎన్ విజయకుమార్, కందుల నారాయణరెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు పోతుల రామారావు, దివి శివరాం, ఏపి మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, మాల కార్పొరేషన్ ఛైర్మన్ పెదపూడి విజయకుమార్, 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంక దినకర్, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ, కల్చరల్ కమిషన్ చైర్‌పర్సన్ తేజస్విని, పిడిసిసి బ్యాంకు చైర్మన్ కామేపల్లి సీతారామయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ ముప్పవరపు సుచిత్ర, మాజీ మేయర్ గంగాడి సుజాత, యర్రగొండపాలెం, దర్శి టిడిపి ఇన్‌ఛార్జిలు గూడూరి ఎరిక్షన్‌బాబు, గొట్టిపాటి లక్ష్మి, బిజెపి జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసులు, తదితరులు ఆయనకు పూలు అందజేసి ఘన స్వాగతం పలికారు.











రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు 7 గురు చాకిచర్ల విద్యార్థులు ఎంపిక



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 9)

మండలం చాకిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఏడుగురు విద్యార్థినీ, విద్యార్థులు రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె జనార్దన్ తెలియజేశారు. గత శనివారం మద్దిపాడు మండలం తెల్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉమ్మడి ప్రకాశం జిల్లా స్కూల్ గేమ్స్ హ్యాండ్‌బాల్ ఎంపిక పోటీల్లో అండర్-14, అండర్-17, అండర్-19 విభాగాల్లో వీరు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. అండర్-19 బాలికల విభాగంలో పదో తరగతి విద్యార్థినులు ఏ కీర్తిక, డి మేరీ ఎంపికయ్యారు. అండర్-17 బాలికల విభాగంలో ఆర్ వి గీతిక, 9వ తరగతి చదువుతున్న బి మాధురి, బాలుర విభాగంలో బి కమల్ ఎంపికయ్యారు. అండర్-14 బాలుర విభాగంలో 9వ తరగతి చదువుతున్న వెంకట వరుణ్ తేజ ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఓగుబోయిన శ్రీనివాసులు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ హ్యాండ్‌బాల్ పోటీల్లో ఉమ్మడి ప్రకాశం జిల్లాకు ప్రాతినిధ్యం వహించనున్నారు. అండర్-14, అండర్-17 బాలుర పోటీలు ఈ నెల 10వ తేదీ నుంచి తెనాలిలో, ఇతర విభాగాల పోటీలు వచ్చే నెలలో కర్నూలులో జరుగు పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. జనార్దన్, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ రావి వెంకట సుధాకర్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, గ్రామస్తులు ఎంపికైన విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు.

ఎస్ఎస్ఎన్‌లో ఘనంగా మొక్కలు నాటే కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 9)

స్థానిక ముంగమూరు రోడ్‌లోని ఎస్ఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకంలో భాగంగా మేర యువ భారత్ (ప్రకాశం) ఆధ్వర్యంలో శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ వై సత్యనారాయణరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకత, చెట్ల ప్రాముఖ్యత, ప్రకృతి సమతుల్యతను కాపాడుకోవాల్సిన బాధ్యత పై అవగాహన కల్పించారు. విద్యార్థులు పర్యావరణాన్ని పరిరక్షించడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని భవిష్యత్తు తరాలకు అందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మేర యువ భారత్ ప్రోగ్రామ్ అధికారి నరసింహారావు మాట్లాడుతూ భూతాపం పెరుగుతున్న ప్రస్తుత కాలంలో క్యాంపస్ మొక్కలు నాటడం వల్ల హరిత హారం, పర్యావరణ సమతుల్యత మెరుగుపడుతుందని, నాటిన మొక్కలు పెద్దవి అయి వాతావరణంలోని కార్బన్ డై ఆక్సైడ్ పీల్చుకొని మనకు కావలసిన స్వచ్ఛమైన ఆక్సిజన్ ను అందిస్తాయని తెలిపారు ఈ కార్యక్రమంలో చీఫ్ ప్రోగ్రామ్ అధికారీ టీ. రాజేంద్ర బాబు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే పర్యావరణంపై అవగాహన పెంచడానికి ఈ కార్యక్రమం ఎంతగానో తోడ్పడుతుందని, ఈ రోజు నాటిన ప్రతి మొక్క రేపటి తరం భద్రతకు పునాది వంటిదని అని అన్నారు. అనంతరం ఎస్ఎస్ఎన్ విద్యార్థులచే పర్యావరణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు బి శ్యామల, వి సౌజన్య, డి హనుమారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ టి రాజశేఖర్‌రెడ్డి, శ్రీకాంత్, అధ్యాపకులు షేక్ ఖాసీం భాష, కె చిరంజీవి, పి ఖాజా పీర్, బి నటరాజ్, మేరా యువ భారత్ సిబ్బంది నాగరాజు, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.





బహుజన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా మాన్యశ్రీ కాన్షీరామ్ 20వ వర్ధంతి

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, అక్టోబర్ 9)



మాచర్ల పట్టణంలో శుక్రవారం బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు బహుజన నాయకుడు మాన్యశ్రీ కాన్షీరామ్ 20వ వర్ధంతి కార్యక్రమాన్ని బహుజన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదటగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి జోహార్ మాన్యశ్రీ కాన్షీరామ్ కొనసాగిద్దాం కాన్షిరాం ఆశయాలను అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి మాట్లాడుతూ బహుజనుల రాజ్యాధికారం కోసం జీవితాంతం పోరాడిన రాజకీయ నాయకుడు బహుజన మేధావి మాన్యశ్రీ కాన్షిరాం అని బహుజనులంతా ఆయనను పూర్తిగా తీసుకొని ఆయన ఆశయాలను కొనసాగించాలన్నారు. దళిత బహుజనుల సకల సమస్యలకు పరిష్కారం రాజ్యాధికారమే నొక్కి చెప్పిన మహానుభావుడు మాన్యశ్రీ కాన్షీరామ్ అని దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో పంజాబ్ రాష్ట్రంలోని రూపా నగర్ జిల్లాలో 1934 మార్చి 15న జన్మించారని భారతదేశమంతా తిరిగి అన్ని కులాలను ఏకం చేసి వారందరినీ బహుజన్ కులాలుగా పేరు పెట్టి ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో దళిత బహుజనులకు రాజ్యాధికారాన్ని రుచి చూపించినటువంటి రాజకీయ నాయకుడు సంఘసంస్కర్త కాన్షిరాం అని ఆయన ఈ దేశంలో కులనిర్మూలన, బహుజనుల రాజ్యాధికారం మరియు రాజ్యాధికారం కోసం జీవితాంతం పోరాడినటువంటి వ్యక్తి అని ఆయన అన్నారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో కుమారి మాయావతిని ఐదుసార్లు ముఖ్యమంత్రి చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ మాజీ బీఎస్పీ నాయకుడు కలివెల రామయ్య, సీనియర్ దళిత నాయకులు ఆరుమల్ల ఇశ్రాయేలు, మీసాల ప్రసాద్, తదితరులు పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు.



స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడ్డ కార్యకర్తలకే తొలి ప్రాధాన్యత ఇవ్వాలి

టీడీపీ నాయకుల వినతి



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, అక్టోబర్ 9)

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కోసం అహర్నిశలు కష్టపడిన నిబద్ధత కలిగిన కార్యకర్తలకే ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతూ అట్లూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు వినతిపత్రం సమర్పించారు. దీపక్ రెడ్డి, భూపేష్ రెడ్డిల ఆధ్వర్యంలో అట్లూరు మండల టీడీపీ అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి నాయకత్వంలో ప్రతినిధి బృందం నాయకులను కలసి స్థానిక పార్టీ ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు, రాబోయే ఎన్నికల వ్యూహాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో పార్టీ బలోపేతానికి, ఎదుగుదలకు ఎన్నో ఏళ్లుగా కష్టపడుతూ, ప్రతి పార్టీ కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటున్న నిబద్ధత కలిగిన కార్యకర్తలను గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ కష్టకాలంలో అండగా నిలిచిన ప్రతి ఒక్కరి సేవలను పరిగణనలోకి తీసుకుని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వారికి తగిన గుర్తింపు ఇవ్వాలని కోరారు. ముఖ్యంగా జడ్పీటీసీ, ఎంపీటీసీ, ఎంపీపీ, సహకార సంఘాల (సొసైటీ) నాయకత్వం, సర్పంచ్ తదితర పదవుల్లో నిజాయితీగా పనిచేసిన కార్యకర్తలకు అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ కోసం చెమటోడ్చిన ప్రతి కార్యకర్తకు న్యాయం జరిగేలా అధిష్టానం, నాయకత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అట్లూరు మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మన్యం మహేశ్వర్ రెడ్డి, సీనియర్ టీడీపీ నాయకులు అల్లం వెంకటసుబ్బయ్యతో పాటు పలువురు ముఖ్య నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికలకు సన్నద్ధంకండి

ఎమ్మెల్యే జూలకంటి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, అక్టోబర్ 9)

2024 సాధారణ ఎన్నికల్లో చూపించిన స్ఫూర్తితోనే రానున్న స్థానిక ఎన్నికల్లో కూటమి విజయం కోసం కలిసి పని చేయాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం కూటమి పార్టీల శ్రేణులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కావాలని కోరారు. సమిష్టిగా గ్రామాల్లో ప్రచారం నిర్వహించి, కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను, అందిస్తున్న సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలని సూచించారు. కూటమి పార్టీల గెలుపే లక్ష్యంగా అందరూ కలిసి పని చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మునిగోటి సత్యానారాయణ, పులి హరి, యాగంటి నరేష్, కొమెర దుర్గారావు, జక్కా రమేష్ తదితరులు పాల్గొన్నారు.



కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం పాలకవర్గానికి దసరా ఆహ్వాన పత్రిక అందజేసిన భ మఠం అమ్మవారిశాల కమిటీ

(షణ్ముఖ వెలుగు, బద్వేల్, అక్టోబర్ 9)

ఎబ్రహ్మంగారిమఠం భీమటం అమ్మవారి శాల ఆవరణలో ఈ నెల 11 నుండి 22 వరకు అత్యంత వైభవంగా జరగబోవు దసరా శరన్నవరాత్రి మహోత్సవాల ఆహ్వాన పత్రికను శుక్రవారం మధ్యాహ్నం కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం కమిటీ అధ్యక్షులు వల్లంకొండు వెంకటరమణ, సెక్రటరీ సివి నాగేశ్వరరావు మరియు పాలకవర్గానికి భ మఠం అమ్మవారి శాల కమిటీ సభ్యులు అందజేశారు. బ్రహ్మంగారి మఠం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, జిల్లా ఉపాధ్యక్షులు అయ్యపు సురేష్‌బాబు, వైస్ ప్రెసిడెంట్ సుంకు చిన్న సిద్దయ్య, సుంకు నాగేశ్వ రరావు, ఉపక్కోశాధికారి ముచ్చర్ల రాధాకృష్ణమూర్తి, జాయింట్ సెక్రటరీ అమరావతి బ్రహ్మంతో పాటు పలువురు కమిటీ సభ్యులు, కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వల్లంకొండు వెంకటరమణ, ట్రెజరర్ పబ్బతి చంద్రశేఖర్, జిల్లా వాణిజ్య విభాగం వైస్ చైర్మన్ కొలిశెట్టి వెంకటసుబ్బయ్య, యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి గాజులపల్లి లక్ష్మీనరసింహ, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు బచ్చు సుధాకర్, జిల్లా వాసవి సేవాదళ్ జాయింట్ సెక్రెటరీ పబ్బతి సురేష్, ఇతర కమిటీ సభ్యులను కలిసి ఆహ్వాన పత్రికను అందజేసి ఉత్సవాలకు ఆహ్వానించారు.

ఆర్య వైశ్యనాయకులకు ఘన సన్మానం : ఆహ్వాన పత్రికను అందజేసేందుకు విచ్చేసిన భీమటం అమ్మవారి శాల కమిటీ సభ్యులను మరియు కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం కమిటీ ప్రతినిధులను జిల్లా కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వల్లంకొండు వెంకటరమణ, జిల్లా కమిటీ సభ్యులు పలువురు ఆర్యవైశ్యులకు ముందస్తుగా దసరా శు భాకాంక్షలు తెలియజేశారు.





విద్యార్థుల్లో పారిశ్రామిక నైపుణ్యాల అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమం

పీఎం జెడ్పీహెచ్ఎస్ ఎస్ మైదుకూరులో

స్కూల్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో అవగాహన

(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, అక్టోబర్ 9)





విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలు, నూతన ఆవిష్కరణల పట్ల ఆసక్తి, నాయకత్వ లక్షణాలు, స్వయం ఉపాధి ఆలోచనా విధానాన్ని పెంపొందించడమే లక్ష్యంగా మైదుకూరు మండలంలోని పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ ఎస్. మైదుకూరు పాఠశాలలో శుక్రవారం స్కూల్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ రాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 8, 9, 10వ తరగతుల విద్యార్థులకు లి‘అభివృద్ధి చెందుతున్న పారిశ్రామికవేత్త నైపుణ్యాలు’ (ణవజవశ్రీశీజూఅఅస్త్ర జుత్‌తీవజూతీవఅవబతీఱుశ్రీ నాఅశ్రీశ్రీం)లి అనే అంశంపై అవగాహన కల్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యా యులు గోశెట్టి రామమోహన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి స్కూల్ ఇన్నోవేషన్ కౌన్సిల్ కోఆర్డినేటర్, సోషల్ స్టడీస్ స్కూల్ అసిస్టెంట్ ఎం. రాజేంద్ర ప్రసాద్ సమన్వయకర్తగా వ్యవహరించారు. శ్రీ రాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ డీన్, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ బి. రఘునాథ్ రెడ్డి భాగస్వామ్యంతో విద్యార్థులకు పారిశ్రామిక ఆలోచనా విధానం, నైపుణ్యాభివృద్ధి, నూతన ఆవిష్కరణల ప్రాధాన్యతను వివరించారు. విద్యార్థులు తమలోని సృజనాత్మక ఆలోచనలను గుర్తించి, వాటిని ఆచరణలో పెట్టేందుకు ప్రణాళికలు రూపొందించుకోవడం, స్థానిక అవసరాలకు అనుగుణంగా చిన్న వ్యాపార ఆలోచనలను అభివృద్ధి చేయడం, బృందాలుగా పనిచేస్తూ సమస్యలకు వినూత్న పరిష్కారాలను కనుగొనడం వంటి అంశాలపై ఈ కార్యక్రమం అవగాహన కల్పించింది. పారిశ్రామికవేత్తగా ఎదగడానికి అవసరమైన ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం, సమస్యలను పరిష్కరించే నైపుణ్యాలను విద్యార్థుల్లో పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా, తమ నైపుణ్యాలు, ఆలోచనలతో స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవడంతో పాటు భవిష్యత్తులో ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఈ కార్యక్రమం ప్రేరణనిచ్చింది. ఉన్నత విద్య, ఉద్యోగాలు, వ్యాపార రంగాల్లో రాణించేందుకు పారిశ్రామిక నైపుణ్యాలు ఎంతగానో ఉపయోగపడతాయని పాఠశాల వర్గాలు అభిప్రాయపడ్డాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల స్టాఫ్ సెక్రటరీ ఎ. శ్రీనివాసులు, సీనియర్ ఉపాధ్యాయులు ఎ. రాముడు, కె. పద్మజతో పాటు ఇతర ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, నైపుణ్యాభివృద్ధిని పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగించాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com

కంభంలో ఘనంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి జన్మదిన వేడుకలు

కేక్ కటింగ్‌తో పాటు అన్నదాన కార్యక్రమం

ముఖ్య అతిథిగా పాల్గొన్న ముత్తుముల క్రిష్ణ కిషోర్ రెడ్డి





(షణ్ముఖ వెలుగు, కంభం, అక్టోబర్ 9)

కంభం మండలంలోని కందులాపురం సెంటర్‌లో కంభం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తోట శ్రీనివాసరావు, సొసైటీ బ్యాంక్ చైర్మన్ కేతం శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో గిద్దలూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముత్తుముల క్రిష్ణ కిషోర్‌రెడ్డి హాజరై వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా సేవాభావాన్ని చాటుతూ ప్రజలతో మమేకమయ్యే విధంగా వేడుకలను నిర్వహించారు. జన్మదిన వేడుకలను పురస్కరించుకుని నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మండల స్థాయి పార్టీ నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అందరూ కలిసి వేడుకల్లో భాగస్వాములై తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమాలతో కంభంలో సందడి నెలకొంది. ఆత్మీయతకు, సేవా స్ఫూర్తికి ప్రాధాన్యతనిస్తూ నిర్వహించిన ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి. పార్టీ నాయకులు, కార్యకర్తల భాగస్వామ్యంతో కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది.ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నామని కూటమి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

మైదుకూరులో తీవ్ర విషాదం

ప్రముఖ వస్త్ర వ్యాపారి యలవలి వెంకట గోపాల్ కుమారుడు యశ్వంత్ అకాల మరణం




(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, అక్టోబర్ 9)

మైదుకూరు పట్టణానికి చెందిన ప్రముఖ వస్త్ర వ్యాపారి, సామాజిక సేవకులు యలవలి వెంకట గోపాల్ కుమారుడు యశ్వంత్ శుక్రవారం తెల్లవారుజామున 1.30 గంటలకు అకస్మాత్తుగా మృతి చెందారు. యశ్వంత్ అకాల మరణ వార్త మైదుకూరు పట్టణంలో తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. ఆయన మృతి పట్ల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, వ్యాపార వర్గాలు తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయాయి. స్థానిక వ్యాపారవేత్తలు, ప్రముఖులు వెంకట గోపాల్ నివాసానికి చేరుకుని యశ్వంత్ భౌతికకాయానికి నివాళులర్పించారు. శోకతప్త హృదయాలతో ఉన్న వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తీవ్ర సానుభూతిని తెలియజేశారు. యశ్వంత్ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ పుట్టెడు దుఃఖాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని మైదుకూరు పట్టణ ప్రముఖులు, వర్తక సంఘాల నాయకులు ప్రార్థించారు.

బద్వేలు మున్సిపాలిటీ పరిధిలో నిలిచిపోయిన సిగ్నల్ లైట్లు

పట్టించుకోని అధికారులు, ఇబ్బందుల్లో వాహనదారులు



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, అక్టోబర్ 9)

బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని అత్యంత కీలకమైన నాలుగు రోడ్ల కూడలి (జంక్షన్) వద్ద గత మూడు నెలలుగా ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు పనిచేయకపోవడంతో వాహనదారులు, పట్టణ ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. నిత్యం వాహనాల రద్దీతో బిజీగా ఉండే ఈ సర్కిల్‌లో సిగ్నల్స్ లేకపోవడంతో వాహనాలు దురుసుగా ప్రయాణిస్తూ తరచూ చిన్నపాటి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఒమూడు నెలలుగా సిగ్నల్స్ పనిచేయకపోయినా, ప్రమాదాలు జరుగుతున్నా మున్సిపల్ కమీషనర్ స్పందించకపోవడం పట్ల స్థానికులు, వాహనదారులు తీవ్ర ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అవస్థలు పడుతున్న విద్యార్థులు, వృద్ధులు:

పట్టణంలో రోజురోజుకూ జనాభాతో పాటు వాహనాల రద్దీ విపరీతంగా పెరుగుతోంది. ఈ క్రమంలో నాలుగు రోడ్ల జంక్షన్ దాటాలంటే చిన్నపిల్లలు, వృద్ధులు భయాందోళన నడుమ తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ముఖ్యంగా ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ట్రాఫిక్ అంతరాయం వల్ల సమయానికి వెళ్లలేక సిగ్నల్ వద్ద తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి నిలిచిపోయిన సిగ్నల్ లైట్లకు మరమ్మతులు చేయించాలని, ఏదైనా పెద్ద ప్రమాదం జరగకముందే తగిన చర్యలు తీసుకుని ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

నలుగురు రోడ్ల కూడలిలో ట్రాఫిక్ సిగ్నల్స్ పునరుద్ధరణపై మున్సిపల్ కమిషనర్ ఏమన్నారంటే...

ఒపట్టణంలోని ప్రధాన నలుగురు రోడ్ల కూడలిలో (నాలుగు రోడ్ల జంక్షన్) గత కొన్ని రోజులుగా ట్రాఫిక్ సిగ్నల్స్ పనిచేయకపోవడంపై మున్సిపల్ కమిషనర్ ఎం కృష్ణ వివరణ ఇచ్చారు. సిగ్నల్స్ మరమ్మతులకు అవసరమైన క్రేన్ ప్రస్తుతం అందుబాటులో లేకపోవడం వల్లే ఆలస్యమైందని ఆయన తెలిపారు. రెండు మూడు రోజుల్లో క్రేన్



అందుబాటులోకి వస్తుందని, వెంటనే సిగ్నల్స్ మరమ్మతు పనులు ప్రారంభించి పునరుద్ధరిస్తామని పేర్కొన్నారు. రెండు మూడు రోజుల్లో ట్రాఫిక్ సిగ్నల్స్ యథావిధిగా పనిచేసేలా చర్యలు తీసుకుంటామని, వాహనదారులు, ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ ఎం కృష్ణ కోరారు.

సిగ్నల్ లైట్స్ కు మరమ్మతులు చేపట్టాలి
సముద్రాల రాధాకృష్ణమూర్తి
కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్
అసోసియేషన్ అధ్యక్షులు, బద్వేల్



ప్రధాన నాలుగు రోడ్ల జంక్షన్లలో సిగ్నల్స్ పనిచేయకపోతే ట్రాఫిక్ నిలిచిపోవడమే కాకుండా, వాహనాలు ఒకదానికొకటి పోటీపడి ప్రమాదాలు జరిగే అవకాశం చాలా ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా రద్దీ సమయాల్లో కాలినడకన రోడ్డు దాటే పౌరులు, వయోవృద్ధులు, పాఠశాల విద్యార్థులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. పట్టణంలోని ముఖ్యమైన కూడలి వద్ద రద్దీ ఏర్పడితే, ఆ ప్రాంతంలో ఉన్న వ్యాపార సముదాయాలకు వచ్చేవారికి, అత్యవసరంగా వెళ్లే అంబులెన్సులు, మందుల సరఫరా వాహనాలకు అవరోధాలు ఏర్పడతాయి. మెడికల్ అసోసియేషన్ ప్రతినిధిగా సముద్రాల రాధాకృష్ణమూర్తి ఈ సమస్య అత్యవసర సేవలపై చూపే ప్రభావాన్ని కూడా దృష్టిలో ఉంచుకొని స్పందించారు. సిగ్నల్ లైట్లు మూడు నెలలుగా పనిచేయకపోవడం అనేది సాధారణ విషయం కాదు. మున్సిపల్ అధికారులు మరియు ట్రాఫిక్ పోలీసులు సమన్వయం చేసుకుని తక్షణమే వీటికి మరమ్మతులు చేపట్టి, పునరుద్ధరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

సిగ్నల్స్ పనిచేసేలా అధికారులు చొరవి తీసుకోవాలి
తులసి నాగరాజు, కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు.

బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన నాలుగు రోడ్ల కూడలిలో గత మూడు నెలలుగా ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు పనిచేయకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సిగ్నల్స్ నిలిచిపోవడంతో తరచూ చిన్నపాటి ప్రమాదాలు జరుగుతూ ప్రజా రవాణాకు ఆటంకం కలుగుతోంది. ఇకనైనా మున్సిపల్, ట్రాఫిక్ అధికారులు తక్షణమే స్పందించి, సిగ్నల్ లైట్లను పునరుద్ధరించి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి.



దుర్గామండపాలకు ఉచిత విద్యుత్ సరఫరా


గ్రామీణ ప్రాంతాల్లో 3 కిలోవాట్లు..

పట్టణ ప్రాంతాల్లో 5 కిలోవాట్ల వరకు ఉచితం

విద్యుత్ భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి పుల్లారెడ్డి

(షణ్ముఖ వెలుగు, విజయవాడ, అక్టోబర్ 9)



విజయదశమి పండుగ సందర్భంగా దుర్గాదేవి మండపాలకు ఈ నెల 11 నుంచి 20వ తేదీ వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేయనున్నట్లు ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి పుల్లారెడ్డి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో 3 కిలోవాట్లు, పట్టణ ప్రాంతాల్లో 5 కిలోవాట్ల వరకు ఉచిత విద్యుత్ అందించనున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు.

అనుమతి పొందిన దుర్గా మండపాల నిర్వాహకులు నిర్దిష్ట నమూనాలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నిర్దేశించిన పరిమితికి మించి విద్యుత్ లోడ్ అవసరమైతే సాధారణ తాత్కాలిక విద్యుత్ కనెక్షన్ నిబంధనలు వర్తిస్తాయని స్పష్టం చేశారు.

మండపాల వద్ద విద్యుత్ భద్రతకు ప్రాధాన్యం

దుర్గా మండపాలకు విద్యుత్ సరఫరా చేసే ముందు అధికారులు అవసరమైన భద్రతా చర్యలు తీసుకోవాలని సీఎండీ ఆదేశించారు. పండుగ సందర్భంగా విద్యుత్ ప్రమాదాలు జరగకుండా మండపాల నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యుత్ స్తంభాలు, తీగలకు దూరంగా మండపాలను ఏర్పాటు చేయాలని, మండపాల పైనుంచి విద్యుత్ తీగలు వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. విద్యుత్ అలంకరణల కోసం నాణ్యమైన వైర్లు, స్విచ్‌లు, ప్లగ్‌లను మాత్రమే వినియోగించాలని తెలిపారు. విద్యుత్ కనెక్షన్లు, అలంకరణల ఏర్పాటు విషయంలో నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. ఎక్కడైనా విద్యుత్ తీగలు తెగిపడినా, వేలాడుతున్నా వాటిని తాకకుండా, వాటికి దూరంగా ఉండాలని హెచ్చరించారు. అటువంటి పరిస్థితులు ఎదురైతే వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించాలని లేదా 1912 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి తెలియజేయాలని సీఎండీ పి. పుల్లారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

జ్ఞానేష్ కుమార్‌ను బర్తరఫ్ చేయాలి

నేడు వామపక్షాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా

జయప్రదం చేయాలంటూ వామపక్ష పార్టీల నాయకుల పిలుపు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 9)

భారత ప్రధాన ఎన్నికల అధికారి జ్ఞానేష్ కుమార్ బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 10వ తేదీన కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు, ధర్నాకు ప్రతిపక్ష పార్టీల నాయకులు, విద్యావంతులు, విద్యార్థి, యువజనలు, ముస్లిం, మైనార్టీ లు ప్రజాస్వామ్యవాదులు , వామపక్షాలు విరివి గా పాల్గొని జయప్రదం చేయాలని వామపక్ష పార్టీల నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు దేశం ప్రమాదంలో పడింది అన్నారు. అన్ని వ్యవస్థలను నాశనం చేస్తున్న తీరుగానే, ఎలక్షన్ కమిషన్ ఏర్పాటులోనే పెద్ద కుట్ర జరిగిందన్నారు. గతంలో నిర్మించే పద్ధతికి భిన్నంగా, చట్టంలోని మార్పులు తీసుకువచ్చి అధికార పక్షానికి తొత్తులుగా ఉండే వారిని ఎంపిక చేసుకునే మార్పులు చేయటం జరిగిందన్నారు. ఎలక్షన్ కమిషన్ లో ముగ్గురు గా ఉండే సభ్యులలో ఇద్దరు సభ్యులు వ్యతిరేకించిన దానిని పక్కనపెట్టి, ఒక వ్యక్తి నిరంకుశంగా అధికార పార్టీకి తొత్తుగా వ్యవహరించడం జరిగిందన్నారు.

సర్ పేరుతో జరుగుతున్న ప్రక్రియ చట్టానికి నిరుద్యమే కాకుండా మొత్తం రాష్ట్రాలలో వివిధ ప్రాంతీయ పార్టీలని ఓడించే విధంగా, వారి ఓట్ల శాతాన్ని తగ్గించే విధంగా, బిజెపి ఓట్ల శాతాన్ని పెంచుకునే విధంగా సాగుతుందన్నారు. ఇప్పుడు 13 కోట్ల ఓట్లను తొలగించారన్నారు. వాస్తవానికి ప్రతి ఏడాది ఓట్ల సవరణ జరుగుతూనే ఉందన్నారు.ఈ సవరణలో భాగంగా మరణించిన పేర్లను తొలగించి, కొత్తగా అర్హత కలిగిన వారి పేర్లను చేర్చడం జరుగుతుందన్నారు. ఈ ప్రక్రియను 2024 నుండి నిలిపివేశారు అన్నారు. ప్రత్యేక సవరణ పేరుతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సిఐఏ తీసుకువచ్చిన తీరుగానే పౌరసత్ పౌరసత్వాన్ని నిర్ధారించుకునేదానిగా ఓట్ల ప్రక్రియ మార్చడం జరుగుతుందన్నారు. వాళ్లు ఇచ్చిన నోటీసులలో ఓటు పొందటం అనే పెట్టి చాలా కష్టంగా మారింది అన్నారు. గత 50, 60సంవత్సరాలుగా ఓట్లు వేస్తున్న వారికి కూడా నోటీసులు ఇవ్వటం జరిగిందన్నారు. సమాచారం సక్రమంగా ఇవ్వని వారికి ఈ అవకతవకలకు పాల్పడిన జ్ఞానేశ్ కుమార్ ను వెంటనే బట్ రఫ్ చేయాలని నిర్వహిస్తున్న ధర్నాకు ప్రజలు విలువగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఆర్ వెంకట్రావ్, నాయకులు కొత్తకోట వెంకటేశ్వర్లు, టీ ప్రభాకర్, జి సుబ్బారెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్కే మాబు, నాయకులు చీకటి శ్రీనివాసరావు, సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు లలిత కుమారి, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు ఆర్ మోహన్, రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి వెలుగు
ePaper
www.shanmukhavelugu.com

నర్సింగోలులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటన దృశ్యమాలిక....











